



జగమంతా రామమయం..!

● నేడు శ్రీరామనవమి ● ఆలయాల్లో సీతారాముల కల్యాణం

నంద్యాల కల్చరల్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): శ్రీరామ నామం నేడు అంతటా ప్రతిధ్వనించనుంది. ఆదివారం 'శ్రీరామనవమి' సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని వైష్ణవ ఆలయాల్లో శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లా కేంద్రాలతోపాటు జిల్లాల్లోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సీతారాముల కల్యాణ సందడి బాగా కానవస్తోంది. కల్యాణ వేడుకలకు ఆలయాల కమిటీల నిర్వాహకులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులకు చలువ పందిళ్ల నిర్మించారు. తీర్థ, ప్రసాదాల పంపిణీకి క్యూలైన్లు సిద్ధం చేశారు. వేసవిలో దాహార్తి తీర్చేందుకు మంచి నీటి వసతి కల్పించారు. జిల్లాలో ఏటా శ్రీ సీతా రాముల కల్యాణ వేడుకలు వైభవోపేతంగా నిర్వ హిస్తుండగా, ఈ ఏడాది గ్రీష్మతాపం ఎక్కువగా ఉన్నా ఉత్సవాలకు ఎలాంటి లోటు లేకుండా ఘనంగా నిర్వహించ నున్నారు.

ఆలయాల్లో కల్యాణ వేడుకలు

నంద్యాల పట్టణంతో పాటు జిల్లా వ్యాప్తంగా వైష్ణవ ఆలయాల్లో సీతారాముల కల్యాణ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆయా ఆలయాల్లోని ఉత్సవ మూర్తులను కల్యాణానికి సిద్ధం చేశారు. పెద్ద పెద్ద పందిళ్ల వేసి, వాటి కింద కల్యాణ వేదికలు నిర్మించారు. భక్తులు ఈ వేడుకలు వీక్షించేందుకు ఏర్పాట్లు చేశారు. నంద్యాల సంజీవనగర్ కోదండరామాలయంలో సీతారాముల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు భగవత్ సేవాసమాజ్ కమిటీ అధ్యక్షుడు సముద్రాల సూరయ్య తెలిపారు. అనంతరం సీతమ్మ తల్లికి వడిబియ్యం కార్యక్రమం ఉంటుందన్నారు. సాయంకాలం కల్యాణ ఉత్సవమూర్తులకు గ్రామోత్సవం నిర్వహిస్తామన్నారు. 7వతేదీన సీతారాముల పట్టాభిషేక మహోత్సవం జరుగుతుందన్నారు. ఎండలను దృష్టిలో ఉంచుకుని భక్తులకు ప్రత్యేకంగా షామియానాలు, కూలర్లు ఏర్పాటు చేశారు.



ముస్తాబవుతున్న కోదండరామాలయం స్టేజీ

అక్రమార్కుల్లో అలజడి..!

● 'పైసా వసూల్' కథనంతో కదలిక
● కీలక అధికారిపై గతంలో ఏసీబీ కేసులు
● ఉన్నతాధికారులను లెక్కచేయని వైనం..
● పైరవీలతో మరోచోట అదనపు బాధ్యతలు

నంద్యాల, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): నంద్యాల మార్కెట్‌యార్డులోని ఓ కీలక అధికారి వివిధ రూపాల్లో చేస్తున్న అక్రమాలపై ఆంధ్రజ్యోతిలో శుక్రవారం ప్రచురితమైన 'పైసా వసూల్..' కథనంతో ఆ శాఖ వర్గాలతో పాటు ఉమ్మడి కర్నూలు జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. విధి నిర్వహణలో ఆ అధికారి చేసిన అవినీతి అక్రమాలు ఒక్కొక్కటిగా బయటకు రావడం హాట్ టాపిక్‌గా మారింది. ఇదే క్రమంలో నాలుగు రోజుల క్రితం పైరవీలు చేసి.. నంద్యాలతో పాటు మరో మార్కెట్‌యార్డ్ అధికారిగా కూడా పోస్టింగ్ తెచ్చుకోవడం పలు విమర్శలకు తావిస్తోంది. వీటికితోడు సదరు అధికారిపై గతంలో రెండు ఏసీబీలు కేసులు కూడా ఉన్నాయి. పలుమార్లు నిధులు స్వాహా చేయడంతో ఏకంగా కమిషనర్ విచారణకు ఆదేశించారు. అప్పట్లో పలుకుబడితో షోకాజ్ నోటీసులతో సరిపెట్టారు. ఆ అధికారి ఉద్యోగంలో చేరినప్పటి నుంచి ఎక్కడ పనిచేసినా.. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆ శాఖ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న సమయంలోను ఏసీబీ వలకు చిక్కారని, ఆ తర్వాత రాష్ట్ర విభజన తరువాత పొరుగు జిల్లాకు బదిలీ అయ్యారు. అయితే అక్కడ ఆ అధికారి అక్రమాలు అధికం కావడంతో ఉన్నతాధికారులు నంద్యాల జిల్లాకు బదిలీ చేయించారు.

ఉన్నతాధికారులను లెక్కచేయని వైనం

వైసీపీ హయాంలో కడప జిల్లా నుంచి నంద్యాల జిల్లాకు ఇన్‌చార్జి అధికారిగా ఆ అధికారి ఆఆబదిలీ అయ్యారు. అయితే హోదా ఏదైనా మార్కెట్‌యార్డులో కీలక అధికారిగా పనిచేస్తున్నప్పుడు జిల్లాలోని మార్కెట్‌మార్డులకు అన్నింటికి కలిపి ఒక ఏడీ జిల్లా హెడ్‌గా ఉంటారు. అయితే సదరు అధికారి ఆయన్ను ఏమాత్రం లెక్కచేయడం లేదని తెలిసింది. ఆ అధికారి చేసే అవినీతి అక్రమాలను ఏమైనా ప్రశ్నిస్తే.. ఉన్నతాధికారి అన్న గౌరవం కూడా లేకుండా ఇష్టారాజ్యంగా ప్రవర్తించారనే విమర్శలున్నాయి. రాష్ట్రస్థాయిలో ఉన్నతాధికారులతో పరిచయాలు, అండదండలు ఉన్నాయంటూ చెబుతూ తన పబ్బం గడుపుకుంటున్నారు. వైసీపీ హయాంలో ఆమెపై ఫిర్యాదులు వచ్చినప్పటికీ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకుండా షోకాజ్ నోటీసు ఇచ్చి మమ అనిపించేశారు. వివాదాలకు కేంద్రబిందువుగా మారిన ఆ కీలక అధికారి ఇటీవల కర్నూలు జిల్లాలోని ఓ మార్కెట్ యార్డుకు ఇన్‌చార్జిగా నియమితులయ్యారు. మంచి ఆదాయం వచ్చే మార్కెట్ యార్డుకు వివాదాస్పద అధికారిని కేటాయించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆ మార్కెట్ యార్డులో అసిస్టెంట్ కార్యదర్శిని కాదని ఉన్నతాధికారులు అవకాశం కల్పించడం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. ఇదిలా ఉండగా ఓ మార్కెట్ యార్డు కార్యదర్శిని గత ప్రభుత్వ హయాంలో అనంతపురం జిల్లాకు బదిలీ చేయించడంలోనూ వివాదాస్పద అధికారి కీలకంగా వ్యవహరించినట్లు సమాచారం. మళ్లీ ఆయన పోస్టింగ్ తెచ్చుకునే క్రమంలో ఇప్పుడు ఇన్‌చార్జిగా వెళ్లడం పలు అనుమానాలకు తావిస్తోంది.



అవినీతి అధికారుల్లో అలజడి

నంద్యాల మార్కెట్‌యార్డులోని ఓ కీలక అధికారిపై ప్రచురించిన 'పైసా వసూల్..' కథనం ఉమ్మడి జిల్లాలోని ఆ శాఖ వర్గాలతో పాటు అవినీతి అధికారుల్లో అలజడి రేపుతోంది. నంద్యాల, కర్నూలు యార్డుల్లో మాత్రమే కాదు. మిగిలిన మార్కెట్‌యార్డుల్లోనూ చాలా వరకు అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయనే ఆరోపణలు ఆ శాఖ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఇప్పటికైనా ఆ శాఖ ఉన్నతాధికారులతో పాటు ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు స్పందించి మార్కెట్‌యార్డుల వారీగా లోతుగా విచారణ చేయిస్తే పలు అవినీతి అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

ఎస్‌ఐ వేధింపులు

● ట్రాక్టర్ డ్రైవర్ ఆత్మహత్యాయత్నం
● సోషల్ మీడియాలో కన్నీటి పర్యంతం
● కొడుకు ఆరోగ్యం బాగోలేదన్నా లెక్కచేయని ఎస్‌ఐ
● రూ.20వేల కోసం ముప్పుతిప్పలు
● ఆత్మహత్యకు యత్నించిన డ్రైవర్



చికిత్స పొందుతున్న రవీంద్ర

ఆళ్లగడ్డ, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): 'సార్.. మా కొడుకు పరిస్థితి బాగోలేదు. వాడి ఆరోగ్యం కోసం కష్టపడుతున్నా, కనికరించి వదిలేయండి సార్.. డబ్బులు ఇవ్వలేను సార్..' అన్నా కూడా ఆ ఎస్‌ఐ కనికరించలేదు. ఎస్‌ఐ హరిప్రసాద్ వేధింపులు తాళలేక ఓ ట్రాక్టర్ డ్రైవర్ పురుగ మందు తాగి ఆత్మహత్యకు యత్నించిన సంఘటన శనివారం ఆళ్లగడ్డలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలను బాధితుడు ఆత్మహత్యాయత్నానికి ముందు సెల్ఫీవీడియో ద్వారా వెల్లడించాడు. కడప జిల్లా ప్రొద్దుటూరు మండలం చెన్నంరాజు పల్లెకు చెందిన రవీంద్ర ట్రాక్టర్ నడుపుకుంటూ జీవనం సాగించేవాడు. శుక్రవారం తన ట్రాక్టర్‌లో ఇసుక లోడు తీసుకుని వెళ్తుండగా కందుకూరు వద్ద ఆళ్లగడ్డ రూరల్ ఎస్‌ఐ హరిప్రసాద్ అడ్డుకున్నాడు. ట్రాక్టర్‌కు సంబంధించి ఎలాంటి రికార్డులు లేవని పోలీస్ స్టేషన్ తరలించారు. ట్రాక్టర్‌ను వదిలిపెట్టాలంటే రూ.20 వేలు డిమాండ్ చేశాడు. తనవద్ద అంత డబ్బులు లేవని కనీసం ఓ పూట అన్నం తినడానికి కూడా డబ్బుల్లేక ఇబ్బందులు పడుతున్నానని ప్రాధేయపడ్డాడు. తన కొడుకు ఆరోగ్యం బాగోలేదని, దయచేసి వదిలిపెట్టాలని వేడుకున్నా ఆ ఎస్‌ఐ కనికరించలేదు. దీంతో చేసేదేమీ లేక డ్రైవర్ రవీంద్ర స్నేహితులతో అప్పుతెచ్చి రూ.10వేలను ఎస్‌ఐ చెప్పిన (ఓ పెట్రోల్ బంకు యజమాని) వ్యక్తి ఫోన్‌పే ద్వారా వేశాడు. మిగిలిన రూ.10వేలు ఇచ్చేదాకా ట్రాక్టర్‌ను వదిలేది లేదని ఎస్‌ఐ హెచ్చరించాడు. తన కుమారుడు అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్నాడని వదిలేయండి సార్ అని ఏడ్చినా వదలని ఎస్‌ఐ చివరకు కేసు నమోదు చేశాడు. దీంతో మనస్తాపానికి గురైన రవీంద్ర తనకు జరిగిన అన్యాయంపై సోషల్ మీడియాలో వీడియో ద్వారా వైరల్ చేసి పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ సభ్యులు ఆయన్ను చికిత్స నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఆళ్లగడ్డ రూరల్ ఎస్‌ఐ హరిప్రసాద్‌ను సస్పెండ్ చేస్తూ శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.



ఎస్‌ఐ హరిప్రసాద్

ఎస్‌ఐ హైడ్రామా..?

పోలీసులు ఉన్నతాధికారులు సస్పెండ్ చేయడంతో ఎస్‌ఐ హరిప్రసాద్ హైడ్రామాకు తెరతీసినట్లు తెలిసింది. ట్రాక్టర్ డ్రైవర్ భార్య వద్దకు వెళ్లి ఎస్‌ఐ ఏమాత్రం ఇబ్బంది పెట్టలేదని, డబ్బులు కూడా డిమాండ్ చేయలేదని చెప్పించి వీడియో తీయించినట్లు చర్చసాగుతోంది. ఎస్‌ఐకు ఎలాంటి సంబంధం లేదని ట్రాక్టర్ డ్రైవర్ భార్యతో చెప్పించడం పలు విమర్శలకు తావిస్తోంది. హుందాగా వ్యవహరించాల్సిన పోలీసులు ఇలాంటి హైడ్రామాకు తెరలేపడం పోలీస్ శాఖలో చర్చకు దారితీసింది.

రాయితీకి సేద్యపు యంత్రాలు



ట్రాక్టర్ల ద్వారా పురుగు మందు పిచికారి చేస్తున్న రైతులు (ఫైల్)

వ్యవసాయంలో కూలీల కొరత తీవ్రమయ్యేకొద్దీ యాంత్రీకరణ పెరుగుతోంది. రూ.వేలు.. లక్షలు వెచ్చించి యంత్రాలు కొనలేని రైతులకు రాయితీపై ఇవ్వాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. కూటమి ప్రభుత్వం ఆధునిక వ్యవసాయ యంత్రాలను రైతులకు రాయితీపై ఇస్తోంది. జిల్లాలకు వ్యవసాయ యాంత్రీకరణ కోసం సబ్సిడీ నిధులు రూ.2.86 కోట్లు కేటాయించారు. వివిధ రకాల వ్యవసాయ యంత్రాలు, పనిముట్ల పంపిణీ లక్ష్యంగా పెట్టుకున్నారు. రైతుల నుంచి 611 దరఖాస్తులు వచ్చాయి. అయితే.. వీటి ధరలు నిర్ణయించడంలో అధికారులు చేతివాటం కారణంగా సబ్సిడీ నిధులు దారిమళ్లుతున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి.

● కర్నూలు జిల్లాకు రూ.2.86 కోట్ల సబ్సిడీ
● 611 మంది రైతుల నుంచి దరఖాస్తులు
● ధరల్లో భారీగా తేడా..
అధికారుల జేబుల్లోకి రాయితీ నిధులు

కర్నూలు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రధాన జీవనాధారం వ్యవసాయం. ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 4,19,221 హెక్టార్లు ఉంది. ప్రధానంగా పత్తి, వేరుశనగ, మిరప, కంది.. తదితర పంటలు సాగు చేస్తున్నారు. మరో 55 వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు పండిస్తున్నారు. అనధికారిక లెక్కల ప్రకారం జిల్లాలో 4,500 ట్రాక్టర్లు, 2,500 వరకు రోటోవేటర్లు, 25 వరకు వరి కోత మిషన్లు (ప్యాడీ త్రెషర్స్), 375 హార్వెస్టర్లు, 750కి పైగా మినీ ట్రాక్టర్లు, వందకు పైగా పవర్ టిల్లర్లు వినియోగిస్తున్నట్లు అంచనా. వ్యవసాయంలో కూలీల కొరత కారణంగా ఏటేటా సీజన్‌లో వందల ట్రాక్టర్లు రైతులు కొనుగోలు చేస్తున్నారు. అదే క్రమంలో ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలు సులువుగా రుణాలు ఇస్తుడడంతో రైతులు డౌన్ పేమెంట్ చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. అయితే.. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల వ్యవసాయ యాంత్రాలకు రాయితీ ఇవ్వకపోవడంతో యంత్రాలు, సేద్యపు పనిముట్లు, ట్రాక్టర్లు రైతులే పూర్తి ధర చెల్లించి బయట మార్కెట్లో కొనుక్కోవలసి వచ్చింది. కూటమి ప్రభుత్వం వచ్చాక రాయితీపై వ్యవసాయ యంత్రాలు, పనిముట్ల పంపిణీ కార్యక్రమాన్ని పునరుద్ధరించారు. ఐదేళ్ల తర్వాత ప్రభుత్వం వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేస్తా అనడంతో అన్నదాతలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటున్నారు.



రోటావేటర్లు



మండలాల వారిగా కేటాయించిన యంత్రాలు, పనిముట్లు, వచ్చిన దరఖాస్తులు, రాయితీ నిధులు రూ. లక్షల్లో

మండలం	యంత్రాలు/ పనిముట్లు	రాయితీ నిధులు	దర ఖాస్తులు
ఆదోని	122	21.90	50
కోసిగి	71	11.87	28
కౌతాళం	78	12.29	34
పెద్దకడబూరు	57	9.3135	
ఆలూరు	60	10.22	33
ఆస్పరి	61	10.50	21
చిప్పగిరి	32	6.01	23
హాలహర్వి	60	10.14	25
హొళగుంద	61	10.55	36
సి.బెళగల్	72	12.23	37
గూడూరు	32	5.35	9
కల్లూరు	87	15.18	19
కోడుమూరు	73	13.23	15
కర్నూలు	73	12.64	33
ఓర్వకల్లు	63	10.23	27
దేవనకొండ	84	14.16	35
కృష్ణగిరి	50	8.89	8
మద్దికెర	34	5.95	14
పత్తికొండ	73	13.14	14
తుగ్గలి	74	12.70	0
వెల్దుర్తి	67	11.55	2
గోనేగండ్ల	66	11.15	-
మంత్రాలయం	61	10.42	32
నందవరం	61	10.43	–
ఎమ్మిగనూరు	88	16.76	1
మొత్తం	1,660	286.92	611

కర్నూలు జిల్లాకు రాయితీ



పవర్ స్ప్రేయర్

కర్నూలు జిల్లాలో 515 పవర్ స్ప్రేయర్లకు రూ.52 లక్షలు, 4 ట్రాక్టర్ ద్వారా పురుగు మందులు పిచికారి యంత్రాలకు రూ.1.64 లక్షలు, 23 బ్యాటరీలకు రూ.25 వేలు, 24 రోటోవేటర్లకు రూ.24 లక్షలు, 750 ట్రాక్టర్ దున్నకం చేసే వ్యవసాయ పనిముట్లకు రూ.2.05 కోట్లు, 5 పవర్ టిల్లర్లకు రూ.5 లక్షలు, 17 కలుపు మొక్కలు తొలగించే యంత్రాల (పవర్ వీడర్)కు రూ.5.95 లక్షలు, 13 కలుపు మొక్కలు కత్తిరింపు యంత్రాలు (బ్రష్ కట్టర్స్)కు రూ.5.68 లక్షలు చొప్పున దాదాపు 1,660 వివిధ రకాల వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు రైతులకు రాయితీపై ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. జిల్లాలో మండలాల వారిగా పని చేసే వీటికి ప్రభుత్వం రాయితీ నిధులు రూ.2.86 కోట్లు కేటాయించింది.

మిగతా 6వ పేజీలో

దేశం మెచ్చిన నేత జగ్జీవన్‌రామ్

నివాళులర్పించిన మంత్రి ఎన్ఎండీ ఫరూక్



జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో మంత్రి తదితరులు

నంద్యాల మున్సిపాలిటీ, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): భారతదేశ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ దేశం మెచ్చిన నేతగా చరిత్రలో నిలిచి పోయారని రాష్ట్ర మైనార్టీ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. జగ్జీవన్‌రామ్ 118 జయంతి వేడుకలు నంద్యాలలో శనివారం ఘనంగా జరిగాయి. విక్టోరియా రీడింగ్ రూంలో జరిగిన ఈ వేడుకల్లో మంత్రితో పాటు కలెక్టర్ రాజకుమారి, జేసీ విష్ణుచరణ్ తదితరులు పాల్గొన్నారు.

కాగా బనగానపల్లె పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి బీసీ

వైసీపీ నేతపై హత్యాయత్నం

● రామాలయంలో కత్తులతో దాడి
● శిరివెళ్ల మండలం గోవిందపల్లెలో ఘటన 7

ధర్మసూత్రాలన్నీ లోక కల్యాణార్థమే

పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావు 6

కళారత్నం.. పత్తిఓబులయ్య

● కళాకారులకు కేరాఫ్ కర్నూలు
● రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్

తుంగభద్ర తీరం సాహిత్యం



యుద్ధమూ, ప్రేమా

యుద్ధం ఎప్పుడూ జరుగుతూనే ఉంటుంది. ప్రేమ కూడా నిరంతరం జ్వలిస్తూనే ఉంటుంది. సమరమూ ప్రణయమూ మధ్య సమన్వయం సాధిస్తూ కరుణరసార్ద్రంగా 'ప్రణయ హంపి' నవలను ముగిస్తారు రచయిత మారుతి పౌరోహితం. విజయనగర అస్తిత్వాన్ని నిర్ధారించే రాక్షసి తంగడి యుద్ధంలో విజయనగర సేనలు బహామనీ సుల్తానులతో తలపడుతాయి. శ్రీకృష్ణదేవరాయల అల్లుడు, కురువృద్ధుడు, మహావీరుడు అళియ రామరాయల నాయకత్వంలో అపార సేనా వాహినితో విజయనగరాధీశులు రణతంత్రాన్ని నడుప ఉద్యుక్తులయ్యారు. మరోవైపు విజయనగర పతనానికి అర్రులు చాచే ఆదిల్షా నిర్దేశకత్వంలో బీజాపూర్, బీదర్, అహ్మద్ నగర్, గోల్కొండ, సుల్తానుల కూటమి తమతమ పగలు ప్రతీకారాలతో తలపడతారు. తెగిపడే తలలు ఆక్రందనలతో యుద్ధభూమి ధూళి దూసరితమవుతుంది. సమర సన్నాహం, యుద్ధరంగం, యుద్ధ అనంతర పరిస్థితులు ఈ నవల కథా వస్తువు.

విజయనగర రాజధాని మనోహరమైన హంపీ నగరంలో సంబజ్జగౌడ, ముద్దుకుప్పాయిల ప్రేమ మొగ్గ తొడుగుతుంది. సంబజ్జ గౌడ రామరాయలి అంగరక్షకుడు. ముద్దుకుప్పాయి ఓ దేవదాసీ. సంబజ్జ గౌడ తన ప్రభువు రామరాయలు వారితో యుద్ధ క్షేత్రానికేగుతాడు. ఎన్నో యుద్ధాలతో పండిన అనుభవజ్ఞుడు నరపతి రామరాయలపైబడి ఒడిసి పట్టుకుని చంపి బల్లెంపై తల ఎగురవేస్తారు నిజాంషా. దానితో భయపడి పారిపోతున్న మిగతా విజయనగర సైన్యాలను అదుపు చేయడం అసాధ్యం అవుతుంది. తిరుమలరాయతో పాటు యోధానుయోధులు నేలకొరుగుతారు. ఇక లాభం లేదనుకుని కన్ను పోగొట్టుకుని రక్తమోడుతుండగా రాజధాని హంపీ వైపు తన గుర్రాన్ని మరలిస్తాడు తిరుమలరాయ మహారాజు. వందలాది ఏనుగులు, వేలాది గుర్రాలు శత్రురాజుల పరమవుతాయి. సంబజ్జ గౌడ కూడా ముసల్మాను సైనికులకు ఖైదీగా పట్టుబడతాడు.

ఒక పౌర్ణమి రోజున ముద్దుకుప్పాయి తన ఇలవేల్పు శ్రీరంగనాథుడికి ప్రత్యేక అర్చన చేయించి ప్రియసఖుడు సంబజ్జ గౌడ జీవితాన్ని, త్యాగాన్ని, పరుల హితం కోరే అతని గుణగణాలను కీర్తిస్తూ తన కళాకౌశలంతో ఒక నృత్యరూపకాన్ని రూపొందిస్తుంది.

బీజాపూర్ దగ్గర తన భార్య చాంద్ బీబీ స్మారకార్థం అలీఆదిల్ షా ఒక బావిని తవ్వించాలని అనుకుంటాడు. ఈ పనికి కేటాయించిన యుద్ధ ఖైదీలలో సంబజ్జ గౌడ ఉన్నాడు. వీరితో పనిచేయించే పర్యవేక్షకుడు సల్మా అహ్మద్ ఒక సూఫీ తత్వవేత్త అనుయాయి. అతడి దయాగుణం వల్ల సంబజ్జ గౌడ ప్రేమకథను ఆలకించి ముద్దుకుప్పాయిని బీజాపూర్ రప్పించేందుకు పూనుకోవడం కథ మలుపు తిరుగుతుంది.

సల్మా అహ్మద్ ఫరూఖీతో కళల పెన్నిధైన అదిల్‌షా సభాప్రాంగణంలో ప్రదర్శన ఇవ్వడానికి ముద్దుకుప్పాయి బృందానికి ఆజ్ఞ అవుతుంది. తన కళానైపుణ్యంతో ఆదిల్ షా మన్ననలు అందడంతో నాటకీయంగా ఆ దేవదాసికి తన ప్రియుడు సంబజ్జ గౌడ బహుమతిగా దక్కుతాడు. దీంతో కథ సుఖాంతం అవుతుంది. రచయిత మారుతి పౌరోహితం కూడా యుద్ధ బీభత్స భయానక వాతావరణం మధ్యలో ప్రేమ బావుటా ఎగురవేయడానికి పడిన శ్రమ నవలలో ఆసాంతం ఆకట్టుకుంటుంది.

- బీవీ రమణ

కవన దోమ

లైట్ వేయగానే వెలుగు మాయమైంది
చిన్న బుచ్చుకున్న చంద్రుడ్ని ఓదార్చడానికి
చీకటి చేయి చాచింది
నిశ్శబ్దం పక పకా నవ్వింది
దోమల హింసధ్వని రాగానికి
బ్యాటు మరణ మృదంగం
పాడింది
గది మౌనంగా ఏడ్చింది...
నెచ్చలి కాని చలి కచ్చగా
గిచ్చుతోంది
సరిపోని దుప్పటి
సగం కాళ్ళు బైట పెట్టింది..
ఆలోచనల ఆనకట్టలో మెదడు తేలుతోంది
పరుపుపై నిద్ర పొర్లాడుతూ ఉంది
కలవరంతో..కల వరమైంది
పవళింపు సేవకై పరుపు ఆరాట
పడుతోంది
కనికరించని నిద్ర కాలాన్ని
ఆరగిస్తోంది
కాటుక పూసుకున్న చీకటి
తిమిరాన్ని చిలుకుతోంది



-జీపీ. రామ్‌చంద్, కర్నూలు



రచనలకు ఆహ్వానం

'తుంగభద్ర తీరం' శీర్షికకు కవుల నుంచి 15 లైన్లకు మించకుండా కవితలను, పుస్తక సమీక్షలను ఆహ్వానిస్తున్నాం. రచను పంపవలసిన చిరునామా... **'తుంగభద్ర తీరం' శీర్షిక, ఆంధ్రజ్యోతి (దినపత్రిక), ఇండస్ స్కూల్ పక్కన, గుత్తి రోడ్, పందిపాడు గ్రామం, కర్నూలు.**

కళారత్నం.. పత్తి ఓబులయ్య

- కళాకారులకు కేరాఫ్ కర్నూలు
- రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్

కర్నూలు కల్చరల్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): కళా రంగంలో తనదైన ముద్ర వేసుకున్న టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య కళారత్నమని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ కొనియాడారు. ఇటీవల సీఎం చంద్రబాబు నాయుడు నుంచి కళారత్న(హంస) పురస్కారం అందుకున్న పత్తి ఓబులయ్యను శనివారం టీజీవీ కళాక్షేత్రంలో ఘనంగా సత్కరించారు. కళాక్షేత్రం కళాకారులు, నగర బలిజ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీ వెంకటేశ్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేశ్ మాట్లాడుతూ పత్తి ఓబులయ్య అధ్యాపకుడిగా జీవితం ఆరంభించి, కళల పట్ల తనకు ఉన్న అభిరుచితో నాటక రంగానికే అంకితమయ్యారన్నారు. కళాకారునిగా, టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి కళాక్షేత్రానికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చారని గుర్తు చేశారు. కళాక్షేత్రం అభివృద్ధికి కష్టపడుతూనే మరోవైపు నాటక ప్రదర్శనల ద్వారా 38 రాష్ట్రస్థాయి నంది పురస్కారాలు, మరెన్నో జాతీయ, రాష్ట్ర పురస్కారాలు సాధించారని, ఇది ఎంతో గొప్ప విషయమని చెప్పారు. జిల్లాలోని కళాకారులందరినీ కలుపుకొని పోతూ కళాక్షేత్రం అభివృద్ధితో పాటూ పేద కళాకారులను ఆదుకోవడంలోనూ ఆయన కృషి ఎంతో ఉందని ప్రశంసించారు. కులమతాలకు అతీతంగా కళలను ప్రోత్సహించడమే లక్ష్యంగా టీజీవీ కళాక్షేత్రాన్ని తీర్చిదిద్దామని తెలిపారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ కళాకారునిగా పత్తి ఓబులయ్య జిల్లా కళారంగ ఖ్యాతిని జాతీయ, రాష్ట్రస్థాయిలో చాటిచెబుతున్నారని అభినందించారు. ఆయనకు కళారత్న పురస్కారం లభించడం ఇతర కళాకారులకు కూడా ఆదర్శవంతమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త, చిత్ర నిర్మాత బీవీరెడ్డి, రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి. పుల్లయ్య, ప్రతిభ విద్యాసంస్థల డైరెక్టర్ అరుణాచలం రెడ్డి, జనసేన నాయకుడు చింతా సురేశ్, హెచ్‌సీయూ ప్రొఫెసర్ రాముడు, కాపు సంఘం రాష్ట్ర నేత ఆర్జా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పత్తి ఓబులయ్య, సతీమణి పద్మావతిలను శాలువ, గజమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేశారు. అదేవిధంగా నగర బలిజ సంఘం నిర్వహణలో వివిధ కళా, నాటక, సాహిత్య, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఓబులయ్య కుమార్తె డాక్టర్ రాధిక, అల్లుడు డాక్టర్ జీవి రావు, ప్రముఖ డాక్టర్ శంకర్ శర్మ, నగర బలిజ సంఘం నాయకులు డాక్టర్ సోమశేఖర్, గాండ్ల లక్ష్మన్న, మండ్లెం రవి, పెద్దస్వామి, టీజీవీ కళాక్షేత్రం కార్యదర్శి మహ్మద్ మియా, ఇనాయతుల్లా, సంగా ఆంజనేయులు, కే వెంకటేశ్వర్లు, జీవీ శ్రీనివాసరెడ్డి, క్రిష్టఫర్, యాగంటీశ్వరప్ప, రాజారత్నం, రాముడు, రిటైర్డ్ హెచ్ఎం ప్యాలకుర్తి ఎర్రమ పాండురంగయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న టీజీ వెంకటేశ్



పత్తి ఓబులయ్య దంపతులను సత్కరిస్తున్న టీజీ వెంకటేశ్, గౌరు చరిత, బీవీ రెడ్డి, కళ్యాక్షేత్రం సభ్యులు

గొడుగు నీడలో..



ఎండలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. పగటి ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఎండుతున్న ఎండలతో కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రోగులు విలవిల్లాడుతున్నారు. పాములపాడు మండలం కృష్ణారావుపేటకు చెందిన శ్రీహరి ఆసుపత్రిలోని బూత్‌బంగ్లా నుంచి న్యూడయోగ్నస్టిక్ బ్లాక్‌కు ఎక్స్‌రే పరీక్ష కోసం వెళ్లాల్సి వచ్చింది. ఎండ నుంచి రక్షణ పొందేందుకు రోగి కుటుంబ సభ్యులు గొడుగు పట్టి స్ట్రెచర్‌పై ఇలా న్యూడయోగ్నస్టిక్ బ్లాక్‌కు బయలుదేరారు. కాగా ఆర్థో వార్డులకు సమీపంలో ఎక్స్‌రే పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రోగులు డిమాండ్ చేస్తున్నారు.

- కర్నూలు హాస్పిటల్ (ఆంధ్రజ్యోతి)

రాయితీకి సేద్యపు యంత్రాలు

(5వ పేజీ తరువాయి)

ఆన్‌లైన్లో ఇప్పటి వరకు కేవలం 611 మంది రైతులు మాత్రమే దరఖాస్తులు చేసుకున్నారు. గ్రామాల్లో సరైన ప్రచారం, అవగాహన కల్పించకపోవడం వల్ల రైతులు ముందుకు రావడం లేదని తెలుస్తోంది.



ట్రాక్టర్ ద్వారి విత్తనాలు వేసే గొర్రు

పూర్తి ధర.. సబ్సిడీ

ప్రభుత్వం ఇచ్చే రాయితీ వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు సరఫరా అనుమతి పొందిన పలు కంపెనీలు కోటేషన్లు ఇచ్చాయి. మోడల్‌ను బట్టి ఒక్కో కంపెనీ ఒక్కో ధర నిర్ణయించాయి. ట్రాక్టర్ల ద్వారా సేద్యం చేసే పనిముట్ల ధర కనిష్ఠం రూ.14,851, గరిష్ఠంగా రూ.3,31,500 ఉంది. వీటికి సబ్సిడీ రూ.7,425 నుంచి రూ.50 వేల వరకు ఇస్తారు. రోటోవేటర్ ధర కనిష్ఠంగా రూ.79,560, గరిష్ఠంగా రూ.1,45,860 ఉంటే.. రాయితీ ఎంచుకునే కంపెనీ రోటావేటర్ ధరపై రూ.50 వేలకు మించకుండా 50 శాతం ఇస్తారు. పవర్ స్ప్రేయర్ల కనిష్ఠ ధర రూ.9,435 నుంచి గరిష్ఠంగా 41,820 ఉంది. వీటికి రూ.10 వేలకు మించకుండా 50 శాతం రాయితీ ప్రభుత్వం ఇస్తుంది. ట్రాక్టర్ ద్వారా పురుగుమందు పిచికారి చేసే స్ప్రేయర్ల ధర కనిష్ఠగా రూ.48,960 కాగా గరిష్ఠంగా రూ.6,88,500 కోటేషన్ ఇచ్చారు. రాయితీ మాత్రం రూ.41 వేలకు మించకుండా 50 శాతం సబ్సిడీ ప్రభుత్వం ఇస్తున్నది.

ధరల్లో తేడా.. అధికారుల జేబుల్లోకి రాయితీ

రాయితీ వ్యవసాయ యంత్రాలు, పనిముట్లు సరఫరా కోసం ఆయా కంపెనీలు ఇచ్చిన కొటేషన్ ధరలకు, బయట మార్కెట్‌లో ధరలకు భారీగా తేడా ఉందని రైతులు వాపోతున్నారు. జిల్లాలో 515 పవర్ స్ప్రేయర్ల పంపిణీకి దరఖాస్తులు స్వీకరించారు. రైతులు ఎక్కువ శాతం 908, 708 నంబరు మోడళ్లను తీసుకోడానికి ఆసక్తి చూపుతున్నారు. వీటి ధర రూ.26,010కు వివిధ కంపెనీలు కొటేషన్ ఇచ్చాయి. అయితే.. బయట మార్కెట్‌లో రూ.21-22 వేలకు మించడం లేదని అంటున్నారు. అంటే ఒక్కో స్ప్రేయర్‌పై రూ.4-5 వేలు తేడా ఉంది. అలాగే. రోటోవేటర్ గరిష్ఠ ధర రూ.1,45,860కు కొటేషన్ ఇచ్చారు. అవే కంపెనీ రోటోవేటర్ రూ.1.15 లక్షలకు మించడం లేదు. ఎమ్మిగనూరుకు చెందిన ఓ రైతు ప్రైవేట్ ఫైనాన్స్‌లో రుణం తీసుకొని రోటోవేటర్ రూ.1.15 లక్షలకు కొనుగోలు చేశారు. దీనిపై రూ.30 వేల వరకు తేడా ఉందని అంటున్నారు. అంటే.. కంపెనీ ఇచ్చిన కొటేషన్లు ఆమోదం తెలిపిన అధికారులకు వాటా ఇవ్వాల్సి రావడంతోనే ధరల్లో భారీగా తేడా ఉంటుందని ఓ కంపెనీ ప్రతినిధి ఒకరు పేర్కొనడం కొసమెరుపు.

స్వర్ణరథంపై ఆది దంపతుల విహారం



స్వర్ణరథంపై ఆదిదేవుడి విహారం

శ్రీశైలం, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): శ్రీశైలం మహాక్షేత్రంలో శనివారం ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని స్వర్ణరథంపై భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారు విహరించారు. స్వర్ణరథాన్ని నేత్రశోభితంగా పుష్పాలతో అలంకరించారు. ఆలయ అర్చకులు, వేదపండితులు, స్వర్ణరథంపై కొలువుదీరిన స్వామి, అమ్మవార్లకు విశేషపూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ మహాద్వారం, గంగాధర మండపం నుంచి నంది మండపం వరకు రథోత్సవం సాగింది. స్వర్ణరథం ముంగిట కోలాటం, జానపద కళారూపాలు భక్తులను ఆకట్టుకున్నాయి.




నృత్యం చేస్తున్న కళాకారులు

ధర్మసూత్రాలన్నీ లోక కల్యాణార్థమే

- మానవ రూపంలో శ్రీరాముడు ఆచరించి చూపాడు
- పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావు

కర్నూలు కల్చరల్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): రామాయణ మహాకావ్యంలోని ధర్మసూత్రాలన్నీ లోక కల్యాణార్థమేనని, శ్రీరామచంద్రుడు మానవ రూపంలో వాటిని ఆచరించి చూపారని మహా సహస్రావధాని, పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావు ప్రవచించారు. ఆధునిక కాలంలో సెల్‌ఫోన్ ప్రభావం విద్యార్థులపై తీవ్రంగా పనిచేస్తోందని, తల్లిదండ్రులు తమ పిల్లల పెంపకంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం కూడా ఎంతో ఉందని ఉద్బోధించారు. పుట్టపర్తి సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలో భాగంగా, కర్నూలు నెహ్రూనగర్‌లోని శ్రీ సత్యసాయి కళాక్షేత్రంలో శనివారం రాత్రి 'శ్రీమద్ రామాయణం - మానవతా విలువలు, వ్యక్తిత్వ వికాసం' అనే అంశంపై గరికపాటి నరసింహారావు ప్రవచనాలు ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ ఎంతో విలువలతో కూడిన మహాగ్రంథం రామాయణం అని చెప్పారు. రామాయణంలోని పాత్రలు, సందర్భాలు, అనేక ఘటనలను మనం లోతుగా అర్థం చేసుకోవడం ద్వారానే తెలిసి వస్తాయని చెప్పారు. శ్రీరామచంద్రుడు బాల్యం నుంచీ తన సోదరులతో ప్రేమ భావనతోనే ఉన్నాయని, ఆ భావనలు తమ సోదరులు కూడా ఆచరించి, భరతుడు రాముడి వనవాస కాలంలో ఆయన పాదుకలను సింహాసనంపై పెట్టి పాలన చేశారని ఇది కుటుంబ బంధాలను తెలియజేస్తుందని చెప్పారు. అలాగే వాలీ సుగ్రీవుల సంహారంలోనూ వాలిని వధించడంలో చాటుగా బాణం వేయడం తప్పలేదని, కొన్ని సందర్భాలను విజ్ఞతో, వివేకంతో నడుచుకోవాల్సిన అంశాన్ని ఆయన ఉదహరించారు. తల్లిదండ్రులు మార్కులు సాధించే యంత్రాలుగా కాకుండా, సామాజంలో ధైర్యంగా బతికేలా తమ పిల్లలను తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్, సతీమణి టీజీ రాజ్యలక్ష్మి, కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్‌పర్సన్ ఎస్వీ విజయలక్ష్మి, బీజేపీ నాయకురాలు డాక్టర్ వినీషారెడ్డి, సేవా సంస్థల కన్వీనర్ మాకా అశోక్‌కుమార్, సత్యసాయి సంస్థ జిల్లా అధ్యక్షుడు డి.సాయికృష్ణారెడ్డి, పూర్వ అధ్యక్షుడు సాయిబాబా, సత్యసాయి సేవాదళ్ జిల్లా ఇన్‌ఛార్జి లక్ష్మీసరోజ, యువత విభాగం కోఆర్డినేటర్ గీతావాణి, పట్టాభిరామయ్య, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



ప్రవచన బోధ చేస్తున్న పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావు



జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న గరికపాటి నరసింహారావు

ఊరి కోసం..

- సేవా కార్యక్రమాల్లో తుగ్గలి నాగేంద్ర
- రూ.15 లక్షలతో నూతన రథం ఏర్పాటు
- రూ.25 లక్షలతో శ్రీరామనవమికి వట్టువస్త్రాలు

తుగ్గలి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): గ్రామం అభివృద్ధి కోసం, పేద ప్రజల కోసం తమ వంతు కృషి చేస్తూ... గ్రామ పేరునే తమ ఇంటి పేరుగా మార్చుకుని ప్రజాసేవలో ఉంటున్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, మాజీ జడ్పీటీసీ సభ్యులు వరలక్ష్మి దంపతుల సేవలు మరువలేనివి. ప్రతి ఏటా శ్రీరామనవమి వేడుకల్లో సీతారాముల కళ్యాణంతో పాటు వందలాది జంటలకు ఉచిత వివాహాలు చేస్తున్నారు. తాళిబొట్టు, పెళ్లి వస్త్రాలు అందజేశారు.

పేదలకు ఇళ్లు, ప్రభుత్వ కార్యాలయాలకు స్థలాలు

ఇల్లు లేని పేదల కోసం 12 ఎకరాలను కేటాయించారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు కోసం దాదాపు రెండెకరాలకు పైగానే స్థలం ఇవ్వడంతో పాటు విద్యాభివృద్ధి కోసం రెండెకరాలు కస్తూర్బా పాఠశాల ఏర్పాటు కోసం స్థలాన్ని ఇచ్చారు.



నూతనంగా చేయించిన రథం

రూ.40 లక్షలతో శ్రీరామనవమికి ఏర్పాట్లు

శ్రీరామనవమి సందర్భంగా తుగ్గలిలోని ప్రతి ఆడపడుచుకు పట్టుచీర అందించారు. సీతారాములకు రూ.15 లక్షలతో నూతన రథాన్ని చేయించారు. కళ్యాణం, రథోత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశారు.



వధూవరులను ఆశీర్వదిస్తున్న తుగ్గలి నాగేంద్ర దంపతులు ఫైల్

ప్రజా సేవకే జీవితం



ప్రజా సేవ చేయడమే మా ధ్యేయం. పేదలకు అండగా ఉంటూ వారి కోసం ఎంత కష్టాన్నైనా భరిస్తాం. తుగ్గలి అభివృద్ధి కోసం ఏమి చేయడానికైనా సిద్దంగా ఉన్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తాం.

- తుగ్గలి నాగేంద్ర దంపతులు

నిరంతరం సేవా కార్యక్రమాలు



ఆపదలో ఉన్న పేదలందరికీ తుగ్గలి నాగేంద్ర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. పేదలకు కష్టం వస్తే తన కష్టంగా భావించి ముందుండి ఆదుకుంటారు.

- రామాంజనేయులు, మాజీ సర్పంచ్, తుగ్గలి

గ్రామంలో అభివృద్ధి పనులు




గత ప్రభుత్వంలో గ్రామానికి ప్రభుత్వ నిధులు రాకున్నా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర తన సొంత నిధులతో పనులు చేయించారు. దాదాపు 670 మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చారు.

- రవిప్రసాద్, సర్పంచ్, తుగ్గలి

అక్షరరాముడు

నంద్యాల కల్చరల్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు చింతలపల్లె కోటేష్ శ్రీరామనవమి పురస్కరిం చుకుని ఎలాంటి గీతలు లేకుండా రామాయణ చరిత్రను తెలుగు అక్షరాలతో రాస్తూ శ్రీరాముని చిత్రం వేశారు. ఈ చిత్రంలో శ్రీరాముడు జననం నుంచి శ్రీరామ పట్టాభిషేకం చిత్రంరూపంలో లిఖించారు.



రామాయణ అక్షరాలతో శ్రీరాముని చిత్రం



చిత్రకారుడు కోటేష్

రాతిపై జగ్జీవన్ రామ్ చిత్రం

నందికొట్కూరు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ చిత్రాన్ని ఓ రాతిపై నందికొట్కూ రుకు చెందిన ఆర్ట్ శ్రీనివాసులు పెయింట్ వేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. శనివారం జగ్జీవన్ రాం 118వ జయంతి సందర్భంగా చిత్రకారుడు డాక్టర్ దేశెట్టి శ్రీనివాసులు రాయిపై పెయింట్ వేశారు.



రాయిపై డా.బాబు జగ్జీవన్‌రామ్ చిత్రాన్ని వేసిన చిత్రకారుడు ఆర్ట్ శ్రీనివాసులు

సంపులో పడి బాలుడి మృతి


వరుణ్ తేజ్ (ఫైల్)

ఆదోని రూరల్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): రెండేళ్ల బాలుడు ఇంటి ముందున్న నీటి సంపులో పడి మృతి చెందాడు. ఈ ఘటన శనివారం ఆదోని మండలం దొడ్డనగేరి గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ గిరిబాబు, లక్ష్మి దంపతులకు ఇద్దరు మగ పిల్లలు, ఒక ఆడ పిల్ల ఉన్నారు. రెండేళ్ల బాలుడు వరుణ్ తేజ్ శనివారం ఇంట్లో ఆడుకుంటుండగా, ఇంటి వద్ద ఏర్పాటు చేసుకొన్న సంపు నుంచి తల్లి లక్ష్మి నీటిని ఇంట్లోకి తెస్తోంది. ఆమె ఇంట్లోకి వెళ్లినప్పుడు బాలుడు ఆడుకుంటూ, మరో తలుపు ద్వారా బయటకెళ్ళి ప్రమాదవశాత్తు సంపులో పడిపోయాడు. ఇంట్లో కొడుకు కనిపించకపోవడంతో తల్లి పరుగున బయటకు వెళ్లి వీధిలో, పొరుగు ఇళ్లలో వెతికింది. ఎంతకీ కనిపించకపోవడంతో సంపులో పడ్డాడేమోనని చూసింది. సంపులో బాలుడు కనిపించాడు. చుట్టు పక్కల వారు వచ్చి బాబును బయటకు తీశారు. అప్పటికే బాలుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు బోరుమని విలపించారు. పెద్దతుంబళం పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

గూడ్స్ రైలు కింద పడి వ్యక్తి మృతి

ఆదోని , ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : ఆదోని పట్టణంలో అరుణ్ జ్యోతి నగర్ కాలనీకి చెందిన ముల్లా నూర్ అహ్మద్ (32) అనే వ్యక్తి గూడ్స్ రైలు కిందపడి మృతి చెందాడు. రైల్వే ఎస్ఐ గోపాల్ తెలిపిన వివరాల మేరకు ముల్లా నూర్ అహ్మద్ క్రాంతి నగర్ కాలనీ దగ్గర రైలు పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు గూడ్స్ రైలు ఢీ కొందన్నారు. ఈ ప్రమాదంలో నూర్ అహ్మద్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పిడుగుపాటుకు పొట్టేళ్లు మృతి

చిప్పగిరి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : చిప్పగిరి మండలంలోని సంగాలలో శనివారం తెల్లవారు జామున పడిన పిడుగు పాటుకు రైతు సుధాకర్‌కు చెందిన 6 పొట్టేళ్లు మృతి చెందాయి. రూ.లక్షల్లో నష్టం రావడంతో రైతు కుటుంబం కన్నీరు మున్నీరు అవుతోంది. మండలంలో కొన్ని గ్రామాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తేలిక పాటి వర్షం కురిసింది. ఈ కారణంగా పొలాల్లో ఆరేసిన మిరప వర్షానికి తడవడంతో రైతులు ఆందోళన చెందారు. పంటను కాపాడేందుకు నానాకష్టాలు పడ్డారు.

కారుణ్య నియామకాలను భర్తీ చేయాలి

● ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు వీసీహెచ్ వెంగళ్‌రెడ్డి

కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహణలో మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు కింద ఉద్యోగాలు త్వరగా భర్తీ చేయాలని ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు వీసీహెచ్ వెంగళ్‌రెడ్డి, కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్‌ను కోరారు. ఈ మేరకు శనివారం ఆయన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కే. వెంకటేశ్వర్లును చాంబర్‌లో కలిసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో ఏపీఎన్జీవో కర్నూలు సిటీ అధ్యక్షుడు ఎంసీ కాశన్న, అసోసియేట్ ప్రెసిడెంట్ ఆళ్ల శ్రీనివాసులు, జిల్లా సంయుక్త కార్యదర్శులు కేసీహెచ్ కృష్ణుడు, జనార్దన్ రెడ్డి, ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సున్నిపెంటలో రెండు చిరుతలు

సున్నిపెంట, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): సున్నిపెంటలోని ఏపీ జెన్కో రైట్ బ్యాంక్ కాలనీ వద్ద శనివారం తెల్లవారు జామున రెండు చిరుతలు సంచరించాయి. రెండు చిరుతల సంచారిస్తున్న వీడియోలు అక్కడి సీసీ కెమెరాల్లో నమోదయ్యాయి. ఒకే సారి రెండు చిరుత పులులు సంచరించడంతో రాత్రి సమయంలో స్థానిక ప్రజలు భయాందోళన చెందుతున్నారు. గతంలో ఇదే ప్రాంతంలో చిరుత ఓ ఇంట్లోకి చొరబడి శునకాన్ని చంపి తీసుకెళ్లింది. మళ్లీ తాజాగా రెండు చిరుతలు సంచరించడంతో ప్రజలు బయటకు రావాలంటేనే బెంబేలెత్తుతున్నారు. అటవీ శాఖ అధికారులు చిరుతలను బంధించాలని ప్రజలు కోరుతున్నారు. శివారు ప్రాంతాల్లోని వారు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.

రైతుబజార్లలో దళారుల ఏరివేత

● పోలీసుల రంగ ప్రవేశం

కర్నూలు అగ్రికల్చర్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): రైతుబజార్లలో దళారుల కథనానికి స్పందన వచ్చింది. శనివారం సీ. క్యాంపు రైతుబజార్లలో దళారుల ఏరివేత మొదలైంది. ఎస్టేట్ ఆఫీసర్ కళ్యాణమ్మ, హార్టికల్చర్ అసిస్టెంట్ శివకుమార్... త్రీటౌన్ సీఐ, పోలీసులను పిలిపించి దళారుల ఏరివేత మొదలు పెట్టారు. 15 మంది దళారులను బయటకు పంపించారు. ప్రతిరోజు ఏరివేత కొనసాగుతుందని సీఐ, ఎస్టేట్ అధికారి తెలిపారు. ఎవరైనా దౌర్జన్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. సెక్యూరిటీగార్డులు శ్రీనివాసరెడ్డి, గురువయ్య, చిన్నస్వామి, హనుమంతు, గోపాల్ ఈ సందర్భంగా దళారులను బయటకు పంపి రైతులకు చోటు కల్పించారు.

ఏడీఎం హెచ్చరిక: కర్నూలు నగరంలో మూడు రైతుబజార్లు, ఆదోనిలో ఒకటి ఉన్నాయి. రైతులకు మాత్రమే ఈ రైతుబజార్లలో కూరగాయలు అమ్ముకోవడానికి అవకాశం ఉంది. అయితే కొన్ని రైతుబజార్లలో రైతులు రాకపోవడం వల్లనే జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పొదుపు లక్ష్మి మహిళలు కూరగాయలు అమ్ముకునేందుకు అవకాశం కల్పించారు. శనివారం సీ.క్యాంపు రైతుబజారులో దళారుల ఏరివేత ప్రారంభించాం.

యువకుడి ఆత్మహత్య

మద్దికెర, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎం.అగ్రహారం గ్రామానికి చెందిన ఆంజనేయులు (36) శనివారం ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలివీ.. ఆంజనేయులుకు భార్య లక్ష్మి, కుమారుడు, కూతురు ఉన్నారు. మూగజీవాలు మేపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ద్విచక్ర వాహనం వేసుకుని ఇంటి నుంచి వెళ్లాడు. మద్దికెర గ్రామ శివారులో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అటువైపు వెళ్తున్న ప్రజలు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయకుమార్ నాయక్ తెలిపారు.

వైసీపీ నేతపై హత్యాయత్నం


ఇందూరు ప్రతాపరెడ్డి (ఫైల్)

- సీతారామాంజనేయ ఆలయంలో కత్తులతో దాడి
- శిరివెళ్ల మండలం గోవిందపల్లెలో ఘటన
- గ్రామంలో పాత కక్షలతోనే హత్యాయత్నం
- ఘటనాస్థలాన్ని పరిశీలించిన ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా


నంద్యాల జీజీహెచ్‌వద్ద రోదిస్తున్న బంధువులు

శిరివెళ్ల, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): శిరివెళ్ల మండలం గోవిందపల్లె గ్రామంలో వైసీపీ నాయకుడిపై హత్యాయత్నం ఘటన కలకలం రేపింది. ఎనిమిదేళ్లుగా నివురుగప్పిన నిప్పులా ఉన్న గ్రామంలో హఠాత్తుగా చోటు చేసుకున్న ఘటనతో గోవిందపల్లె ఉలిక్కిపడింది. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు... గోవిందపల్లె గ్రామానికి చెందిన వైసీపీ మండల కన్వీనర్ ఇందూరి ప్రతాప్‌రెడ్డిపై శనివారం ఉదయం హత్యాయత్నం జరిగింది. ప్రతి శనివారం లాగానే గ్రామంలోని సీతారామంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించేందుకు వెళ్లిన ఇందూరి ప్రతాప్‌రెడ్డిపై అదే గ్రామానికి చెందిన గంగదాసరి రవిచంద్రారెడ్డి అనే వ్యక్తి మరొకరితో కలిసి ఆలయంలోకి ప్రవేశించి కత్తులతో దాడి చేశారు. ప్రతాప్‌రెడ్డి తలపై, మెడ మీద కత్తులతో తీవ్రంగా గాయపరిచారు. ఆలయంలో ఉన్న మరో వ్యక్తి గట్టిగా కేకలు వేయడంతో నిందితులు అక్కడినుంచి పరారయ్యారు. దాడిలో తీవ్రంగా గాయపడిన ప్రతాప్‌రెడ్డిని స్థానికులు చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం నిమిత్తం నంద్యాలలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తీసుకెళ్లారు. గ్రామానికి చెందిన వెంకట కృష్ణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గంగదాసరి రవిచంద్రారెడ్డితో పాటు మరికొందరిపై కేసు నమోదు చేసినట్లు శిరివెళ్ల ఎస్ఐ చిన్న పీరయ్య తెలిపారు.

● **ఘటనాస్థలాన్ని పరిశీలించిన ఎస్పీ**

గోవిందపల్లెలో ప్రతాప్‌రెడ్డిపై హత్యాయత్నం జరిగిన ఘటనాస్థలాన్ని ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా, ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ పరిశీలించారు. నిందితులు ఆలయంలోకి ప్రవేశించిన తీరు, హత్యాయత్నం, తదితర వివరాలను ఆరా తీశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ గ్రామానికి చెందిన గంగదాసరి రవిచంద్రారెడ్డి, మరో వ్యక్తి కలిసి ఇందూరి ప్రతాప్‌రెడ్డిపై కత్తులతో దాడి చేసి ఇద్దరూ కలిసి బైక్‌పై పారిపోయారన్నారు. పాత కక్షల నేపథ్యంలోనే ప్రతాప్‌రెడ్డిపై దాడి జరిగినట్లు భావిస్తున్నామన్నారు. ప్రస్తుతం ప్రతాప్‌రెడ్డి పరిస్థితి నిలకడగా ఉందన్నారు. దాడి ఘటనను అన్ని కోణాల్లో విచారిస్తున్నామని నిందితులను పట్టుకునేందుకు టీంలను నియమించినట్లు ఎస్పీ వెల్లడించారు.

● **ఆలయం పక్కనే పోలీస్ పికెటింగ్**

గోవిందపల్లె గ్రామంలో 2017 మే నెలలో జంట హత్యలు జరిగాయి. ఇందులో గంగుల వర్గానికి చెందిన మండల నాయకుడు ఇందూరి ప్రభాకర్‌రెడ్డి(మాజీ ఎంపీపీ) దారుణ హత్యకు గురయ్యాడు. అప్పటి నుంచి గ్రామంలో పోలీస్ పికెట్ నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం హత్యాయత్నం జరిగిన ఇందూరి ప్రతాప్‌రెడ్డికి ఇందూరి ప్రభాకర్‌రెడ్డి స్వయాన సోదరుడు. ఎనిమిదేళ్లుగా గ్రామంలో ఎలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నప్పటికీ అదే కుటుంబంలోని మరో వ్యక్తి ప్రతాప్‌రెడ్డిపై హత్యాయత్నం జరగడంతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గ్రామంలో పోలీసు బలగాలు మోహరించాయి.

నంద్యాల జీజీహెచ్‌వద్ద ఉత్కంఠ

నంద్యాల హాస్పిటల్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): వైసీపీ నేత ఇందూరు ప్రతాపరెడ్డిపై జరిగిన దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితుడిని నంద్యాల సర్వజన ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువచ్చారు. సమాచారం తెలుసుకున్న ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రనాథరెడ్డి నంద్యాల సర్వజన ప్రభుత్వ ఆస్పత్రికి తరలిరావడంతో ఒక్కసారిగా ఉద్రిక్తవాతావరణం నెలకొంది. గంగుల నాని బాధితుడిని పరామర్శించిన అనంతరం పోలీసులు, వైద్యులతో చర్చించారు. మెరుగైన వైద్యం కోసం ఆయనే దగ్గరుండి ఉదయానంద ఆస్పత్రికి తీసుకువెళ్లారు. దాడిజరిగిన వెంటనే బాధితుడి బంధువులు అంబులెన్స్‌లో నంద్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువచ్చారు. పోలీసు బలగాలు ఆస్పత్రికి చేరుకొని పరిస్థితిని అదుపుచేశారు. బాధితుడిని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ పీపీనాగిరెడ్డి, వైసీపీ నాయకుడు మధుసూదన్‌రెడ్డిలు పరామర్శించారు.

హత్యారాజకీయాలు సహించం : గంగుల నాని

ఆళ్లగడ్డ నియోజకవర్గంలో హత్యారాజకీయాలను సహించేదిలేదు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణాన్ని కోరుకుంటాం. మా ప్రాణాలమీదకువస్తే చూస్తూ ఊరుకోం. రౌడీషీటర్ ఆగడాలను అరికట్టలేకపోవడం దారుణం. మా వాళ్లకు ఏదైనా జరిగితే ప్రతీకార చర్యలకు వెనుకాడం. గతంలో గోవిందపల్లె గ్రామంలో బాధితుడి అన్న ఇందూరు ప్రభాకరరెడ్డి, బావ శ్రీనివాసరెడ్డిల హత్యకేసులో ప్రథమ సాక్షి ఇందూరు ప్రతాపరెడ్డిని హతమార్చేందుకు కుట్రపన్నారు. ఈ సంఘటనపై పోరాటం చేస్తాం.


ఇందూరు ప్రతాపరెడ్డిని పరామర్శిస్తున్న ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల నాని

అక్రమ తవ్వకాలపై అటవీ అధికారుల దాడులు

ఓర్వకల్లు, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని లొద్దిపల్లె అటవీ ప్రాంతంలో 'ఎర్రమట్టిని యథేచ్ఛగా తవ్వేస్తున్నారు' అన్న శీర్షికతో ఈ నెల 2వ తేదీన ఆంధ్రజ్యోతిలో కథనం ప్రచురితమైంది. స్పందించిన అటవీ అధికారులు శనివారం దాడులు చేసి నాలుగు ట్రాక్టర్లు, ఒక ఎక్స్‌కావేటర్‌ను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ఈ దాడుల్లో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు ఓబులేసు, లక్ష్మయ్య బీట్ ఆఫీసర్లు శకుంతల, రేణుక, నాగేష్, కృష్ణ ఈ దాడుల్లో పాల్గొన్నారు.

ఆరోగ్యం బాగు చేస్తామని బురిడీ..

- ● 3 తులాల బంగారు, 66 తులాల వెండి, రూ.2,500 నగదు అపహరణ
- ● మాధవరం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

మంత్రాలయం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం మండలంలోని మాధవరం గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ వగరూరు చిట్టెమ్మ, ఆమె అత్త మరియమ్మను ఓ దొంగ స్వామిజీ ఆరోగ్యం బాగు చేస్తామని నమ్మించి బురిడి కొట్టించాడు. వారి దగ్గర ఉన్న 3 తులాల బంగారు ఆభరణాలు, 66 తులాల వెండి, రూ.2,500 నగదు అపహరించుకుని వెళ్లాడు. బాధితులు మాధవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. 15 రోజుల కింద గ్రామ ఉప సర్పంచ్ వగరూరు చిట్టెమ్మ తన ఇంటి వద్ద ఉండగా.. ఓ మహిళ కమ్మలు, గాజులు అమ్ముకుంటూ వచ్చి చిట్టెమ్మను పరిచయం చేసుకుంది. తనకు తెలిసిన స్వామీజీ ఒకరు ఆరోగ్యం బాగు చేస్తారని.. ఆయన చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్నారని, ఆయన వివరాలు చెప్పి, ఆయన వస్తే తనకు తెలియజేయాలని కోరింది. శుక్రవారం ఉదయం మరోసారి ఆ మహిళ చిట్టెమ్మను కలిసి స్వామిజీ కనిపించాడా? అని ఆరా తీసింది. శనివారం ఉదయం చిట్టెమ్మ ఇంటి వద్ద సదరు స్వామీజీ కనపడటంతో చిట్టెమ్మ గమనించి.. నీ కోసం ఓ మహిళ వెతుకుతున్నదని చెప్పి ఇంట్లోకి ఆహ్వానించింది. చిట్టెమ్మ కుటుంబం కష్టాల్లో ఉన్నదని, పూజలు చేసి తీరుస్తానని స్వామీజీ చెప్పాడు. ఆయన మాటలు చిట్టెమ్మ నమ్మింది. మంత్రించిన బియ్యం, పసుపు, కుంకుమతో స్వామీజీ పూజలు చేశాడు. అందులో వెండి, బంగారు వస్తువులు ఉంచితే మీకు ప్రాణహానీ తప్పుతుందని నమ్మించి ఓ టిఫెన్ బాక్సులో వాటిని పెట్టించాడు. ఆ తర్వాత ఆ బాక్సును సాయంత్రం 5.05 గంటలకు తెరిచి చూడాలని, ఆ బంగారు వెండి వస్తువులను పాలలో కలిపి ఆ పాలను అనారోగ్యంతో ఉన్న వారందరూ తాగితే బాగవుతారని నమ్మించాడు. సాయంత్రం బాక్సు తెరిచి చూస్తే బంగారు, వెండి కనిపించలేదు. మోసపోయామని గుర్తించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ విజయకుమార్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. సీసీ కెమెరాల ఆధారంగా మోసం చేసిన స్వామీజీ ఆచూకీ తెలుసుకుంటున్నామని అన్నారు. చిట్టెమ్మవి 50 తులాల వెండి కడియాలు, 16 తులాల వెండి పట్టీలు, రెండు జతలు బంగారు కమ్మలు, బుడి కడ్డీలు, ఆమె అత్త మరియమ్మవి ఒకటిన్నర తులాల పూర్ని లు, 13బంగారు గుండ్లు, కమ్మలు అపహరణకు గురైనట్లు పోలీసులు తెలిపారు.


బాధితురాలి గృహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ విజయకుమార్

మహోన్నత వ్యక్తి బాబు జగ్జీవన్‌రామ్


నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నంద్యాల ఎడ్యుకేషన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులు చేపట్టిన డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ మహోన్నత వ్యక్తి అని నంద్యాల డీసీసీ అధ్యక్షుడు జె.లక్ష్మీనరసింహ యాదవ్ కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రాం విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహయాదవ్ మాట్లాడుతూ దేశంలో విద్యా వైద్య, సామాజిక ఆర్థిక, రాజకీయ రిజర్వేషన్లు అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. జగ్జీవన్‌రామ్ ఆశయాలకు అనుగుణంగా నంద్యాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డిపోగు రాజ్‌కుమార్, అనంతరత్నం తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

జూపాడుబంగ్లా, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మండ్లెం గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరొకరు తీవ్ర గాయాలయ్యాయి. ఎస్ఐ లక్ష్మీనారాయణ తెలిపిన వివరాలివీ.. మండ్లెం గ్రామానికి చెందిన వెంకటరమణ అలియాస్ మార్క్(35), రవి అనే యువకుడు కలిసి నందికొట్కూరుకు వెళ్లారు. తిరిగి మండ్లెం గ్రామానికి వస్తుండగా మండ్లెం సమీపంలో జాతీయ రహదారిపై ఉన్న డివైడర్‌ను ఢీకొనడంతో మార్క్‌కు తలకు తీవ్రగాయాలై అక్కడిక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడ్డ రవిని కర్నూలు వైద్యశాలకు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. వెంకటరమణకు భార్య, మూడేళ్ల కుమారుడు ఉన్నారు.

ఉపాధ్యాయుడి ఇంట్లో భారీ చోరీ

కర్నూలు క్రైం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ధనలక్ష్మీనగర్‌లో భారీ చోరీ జరిగింది. ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ రెడ్డి ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు సుమారు రూ.12 లక్షల విలువైన సొత్తును అపహరించారు. చంద్రశేఖర్‌రెడ్డి కల్లూరు జడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల దాకా కుటుంబ సభ్యులతో కలిసి కబుర్లు చెప్పుకొన్నారు. ఆ తర్వాత తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో చంద్రశేఖర్ రెడ్డి భార్య నిద్రలేచి చూస్తే ఇళ్లంతా చిందరవందరగా ఉంది. గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి బయట ఉన్న గ్రిల్‌ను తొలగించి ఇంట్లోకి వచ్చి పడకగదిలో ఉన్న డ్రెసింగ్ టేబుల్‌లోని తాళాలు తీసుకున్నట్లుగా తెలుస్తోంది. మరో బెడ్ రూంలో ఉన్న బీరువాను తెరిచి అందులో ఉన్న ఏడున్నర తులాల బంగారు నగలు, రూ.5.5 లక్షల నగదు, కొంత వెండి నగదు దోచుకెళ్లినట్లు బాధితుడు ఉదయాన్నే పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సీఐ శేషయ్య, సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. ఫింగర్ ప్రింట్, డాగ్‌స్క్వాడ్ వివరాలు సేకరించారు. పోలీసులు స్థానికంగా ఉన్న అన్ని సీసీ కెమెరాలను పరిశీలించారు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

నంచర్ల-గుంతకల్లు మధ్య రైల్వే డబుల్ లైన్

● భూసేకరణకు శ్రీకారం చుట్టిన రైల్వేశాఖ

కర్నూలు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): అనంతపురం జిల్లా గుంతకల్లు రైల్వే జంక్షన్ మల్లప్పగేటు నుంచి కర్నూలు జిల్లా నంచర్ల మధ్య రైల్ ఓవర్ రైల్ (ఆర్‌వోఆర్) డబుల్ లైన్ రైలు మార్గం నిర్మాణానికి రైల్వే శాఖ శ్రీకారం చుట్టింది. అవసరమైన భూసేకరణ కోసం గతంలోనే నోటిఫికేషన్ జారీ చేయగా.. పలు అభ్యంతరాలు తలెత్తాయి. ఆ అభ్యంతరాలను సరి చేసి రైల్వే నిర్మాణానికి అవసరమైన భూసేకరణకు నోటిఫికేషన్ జారీ చేసింది. గుంతకల్లు రైల్వే జంక్షన్ మల్లప్ప గేటు నుంచి జిల్లాలోని మండల కేంద్రం చిప్పగిరి, దౌలతాపురం, నంచర్ల మధ్య ఈ ఆర్‌వోఆర్ డబుల్ లైన్ నిర్మాణం చేపట్టనున్నారు. ఇందు కోసం చిప్పగిరి గ్రామంలో 27 మంది రైతుల నుంచి 26.67 ఎకరాలు, దౌలతాపురంలో 21 మంది రైతుల నుంచి 8.08 ఎకరాలు, నంచర్ల గ్రామంలో ఒక రైతు నుంచి 0.10 ఎకరాలు కలిపి 34.65 ఎకరాల భూసేకరణ చేయనున్నారు. పత్తికొండ ఆర్డీవో పర్యవేక్షణలో భూసేకరణ చేపడుతున్నట్లు రైల్వే అధికారులు నోటీసులో పేర్కొన్నారు.

త్వరలో అందుబాటులోకి త్రీడీ కలర్ డాప్లర్ ఎకో మిషన్

● రూ.61 లక్షలతో పెద్దాసుపత్రిలో ఏర్పాటుకు సన్నాహాలు

కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల గుండె జబ్బుల విభాగం (కార్డియాలజి)లో రూ.61 లక్షల విలువైన అత్యాధునిక త్రీడీ కలర్ డాప్లర్ ఎకో మిషన్ త్వరలో అందుబాటులోకి వస్తుందని కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.చిట్టినరసమ్మ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె.వెంకటేశ్వర్లు వెల్లడించారు. శనివారం కార్డియాలజీ విభాగంలోని క్యాత్‌ల్యాబ్ సెమినార్ హాలులో కార్డియాలజీ ప్రొఫెసర్ డా.పి.చంద్రశేఖర్ అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. వారు మాట్లిడుతూ కార్డియాలజీ విభాగాన్ని అంచెలంచెలుగా డా.పి.చంద్రశేఖర్ అభివృద్ధి చేశారని, స్టెమీ ప్రోగ్రాం ద్వారా మారుమూల ప్రాంతాలకు చెందిన రోగులకు క్షణాల్లో వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. స్టెమీ ప్రోగ్రాం ద్వారా హార్ట్ అటాక్ బాధితులకు 10 నిమిషాల్లో వైద్యం అందుతుందన్నారు. కొత్తగా వచ్చిన కలర్ డాప్లర్ త్రీడీ ఎకోమిషన్‌తో చిన్నారుల నుంచి పెద్దల వరకు పుట్టుకతో వచ్చే గుండె రంధ్రాలకు చికిత్స అందించవచ్చని తెలిపారు. కలర్ డాప్లర్ ఎకోమిషన్‌ను త్వరలో పరిశ్రమల శాఖ మంత్రి టీజీభరత్ ప్రారంభిస్తారన్నారు. కార్డియాలజీ ప్రొఫెసర్ డా.పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ కొత్త క్యాత్‌ల్యాబ్ 2003 నవంబరు 21న ప్రారంభమైందని ఇప్పటి వరకు 1500 ప్రొసీజర్స్ చేసినట్లు తెలిపారు. సీఏజీ కేసులు 1274, పీటీసీఏ 487, తాత్కాలిక పేస్‌మేకర్ ఇన్సర్షన్-30, పర్మనెంట్ పేస్‌మేకర్ ఇంప్లామెంటేషన్-6, రినాల్‌యాంజియోప్లాస్టీ-2 చికిత్సలు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో కార్డియాలజీ విభాగపు ఇన్‌చార్జి హెచ్‌వోడీ డా.లక్ష్మీబాయి, కార్డియాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా.ప్రశాంత్, డా.లలిత కుమారి, డా.కిరణ్ కుమార్ రెడ్డి, డా.రాజ్‌కుమార్, పీజీ వైద్య విద్యార్థులు డా.శ్రీకాంత్, డా.రవికిషోర్, డా.నవాజ్ పాల్గొన్నారు.

మహానందిలో ప్రముఖులు

మహానంది, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మహానంది క్షేత్రంలో శనివారం పలువురు ప్రముఖులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరిలో నంద్యాల ఆర్డీఓ చల్లా విశ్వనాథ్ కుటుంబ సభ్యులతో క్షేత్రానికి రాగా ఏఈఓ యర్రమల్ల మధు ఆధ్వర్యంలో అర్చకులు ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా నంద్యాల డీపీఓ షేక్ జమివుల్లా, గుంతకల్లు రైల్వే డీఆర్ఎం సీఎస్ గుప్తా, సీనియర్ డీఎస్టీ చంద్రశేఖర్‌తో పాటు సీనియర్ డీఓఎం శ్రవణ్‌కుమార్‌లు మహానంది ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ ప్రాంగణంలోని కల్యాణమంటపంలో వేదపండితులు ఆశీర్వదించగా, ఆలయ అధికారులు శాల్వతో సన్మానించి, ప్రసాదాలు అందచేసారు. వీరి వెంట పంచాయితీ కార్యదర్శి కలువ భాస్కర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్య పాల్గొన్నారు.


నంద్యాల ఆర్డీఓ చల్లా విశ్వనాథ్ దంపతులను ఆశీర్వదిస్తున్న వేదపండితులు

కార్యకర్తల సేవలు మరువలేనివి: మంత్రి


మాట్లాడుతున్న మంత్రి ఫరూక్

నంద్యాల మున్సిపాలిటీ, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): టీడీపీకి కార్యకర్తలు చేస్తున్న సేవలు మరువలేనివని న్యాయ, మైనారిటీశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. నంద్యాలలోని టీడీపీ కార్యాలయంలో శనివారం పార్టీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ జిల్లాలో 63 వేల మంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారని చెప్పారు. పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి సేవలు అందిస్తున్న టీడీపీ క్రియాశీలక సభ్యులకు పాదాభివందనం చేస్తున్నట్లు తెలిపారు.

హోరాహోరీగా బండలాగుడు పోటీలు

● మొదటి స్థానంలో నిలిచిన కర్నూలు జిల్లా బి. తాండ్రపాడు ఎద్దులు


విజేతకు బహుమతి అందజేస్తున్న మాండ్ర శివానంద రెడ్డి

మిడుతూరు, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉప్పలదడియ గ్రామంలో ఉగాది, రంజాన్, శ్రీరామనవమి, గుడ్‌ఫ్రైడే సందర్భంగా రాష్ట్ర స్థాయి ఆరు పండ్ల ఎడ్ల బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే గిత్తా జయసూర్య శనివారం ప్రారంభించారు. ఈ హోరాహోరీగా సాగాయి. కర్నూలు జిల్లా బి.తాండ్రపాడు గ్రామానికి చెందిన వరలక్ష్మి ఎద్దులు మొదటి స్థానంలో, గద్వాల జిల్లా కంచుపాడు గ్రామానికి చెందిన అంజి రెడ్డి ఎద్దులు రెండో స్థానంలో నిలిచాయి. ఇందువాసి గ్రామం, రాయపురం గ్రామాలకు చెందిన రక్షిత్ పటేల్, వల్లా రెడ్డి ఎద్దులు మూడో స్థానంలో, ప్రొద్దుటూరుకు చెందిన డీసీఎస్ఆర్ బుల్స్ నాలుగో స్థానంలో, పసుపుల, రాయచర్ల గ్రామాలకు చెందిన శేఖర్, జయచంద్ర ఎద్దులు ఐదో స్థానంలో, దైవందిన్నె, ఉత్తనూరు గ్రామాలకు చెందిన లక్ష్మీనరసింహ, నరేష్ ఎద్దులు ఆరో స్థానంలో, కొణిదేల, మిడుతూరు గ్రామాలకు చెందిన శేఖర్, సాయి వర్ధన్ ఎద్దులు ఏడో స్థానంలో, మండ్లెం గ్రామానికి చెందిన మహబూబ్ బాషా ఎద్దులు ఎనిమిదో స్థానంలో నిలిచాయి. ఈ పోటీల్లో గెలుపొందిన ఎద్దుల యజమానులకు వరుసగా ఎనిమిది నగదు బహుమతులు రూ.40 వేలు, రూ.30 వేలు, రూ.25 వేలు, రూ.20 వేలు, రూ.15 వేలు, రూ. 10 వేలు, రూ.8 వేలు, రూ.5 వేలు అందజేశారు. ఈ బహుమతులను టీడీపీ నంద్యాల లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి అందజేశారు. టీడీపీ సీనియర్ నాయకుడు మాండ్ర సురేంద్రనాథ్ రెడ్డి, నందికొట్కూరు మార్కెట్ యార్డు చైర్మన్ ప్రసాద రెడ్డి, వైస్ చైర్మన్ సుధాకర్, పార్టీ మండల కన్వీనర్ రమేష్ రెడ్డి, నాయకులు రాజశేఖర రెడ్డి, జయరామి రెడ్డి, రామస్వామి రెడ్డి, మనోహర్ రెడ్డి, సర్వోత్తమ రెడ్డి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీరయ్యకు అవార్డు



నంద్యాల ఎడ్యుకేషన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): నంద్యాల గురురాజా పాఠశాల కో ఆర్డినేటర్ వీరయ్యకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జాతీయ ప్రతిభా అవార్డు దక్కింది. సాహిత్యం, విద్య, సామాజిక సేవారంగాల్లో కృషి చేసిన వీరయ్యకు అవార్డు దక్కడం పట్ల గురురాజా విద్యాసంస్థల చైర్మన్ దస్తగిరిరెడ్డి, డైరక్టర్లు మౌలాలిరెడ్డి, షేక్షావలిరెడ్డిలు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరయ్యకు సేవాతత్పరతతో పాటు విద్యార్థులకు సామాజిక అవగాహన, సమాజం పట్ల విద్యార్థుల్లో గౌరవం పెంచేలా శిక్షణనిస్తూ వారిని తీర్చిదిద్దారని, తాను అందించి విశిష్ట సేవలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అవార్డు రావడం గర్వకారణమన్నారు.

మహానందిలో వర్షం

మహానంది, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మహానంది క్షేత్రంలో శనివారం సాయంత్రం వర్షం కురిసింది. ఈనెల 3వ తేదిన మండలంలో కురిసిన వర్షంతో పరిసరాలు కొంత మేర చల్లబడ్డాయి. ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది. దీనికి తోడు శనివారం గంటపాటు మహానంది క్షేత్ర పరిధిలో కురిసిన వర్షంకు ప్రధాన వీధులు జలయయమయ్యాయి. దైవదర్శనం కోసం వచ్చిన భక్తులు వర్షంతో ఇబ్బందులు పడ్డారు.

నేలకూలిన భారీ వృక్షం


నంద్యాలలో నేలకూలిన భారీ వృక్షం

నంద్యాల ఎడ్యుకేషన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): నంద్యాల ఎస్‌బీఐ కాలనీలో పచ్చని భారీ వృక్షం నేలకూలింది. శనివారం తెల్లవారుజామున ఉన్నట్లుండి భారీ వృక్షం నేలకూలడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. రాకపోకలు స్తంభించాయి. విద్యుత్ తీగలు తెగి కిందపడ్డాయి. స్థానికులు విద్యుత్ సిబ్బందికి తెలియజేయంతో వెంటనే విద్యుత్ తీగలను తొలగించారు. ఉదయం 11 గంటల వరకు మున్సిపల్ అధికారులు పట్టించుకోలేదు. కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే సిబ్బందిని పంపి చెట్టును తొలగించారు.

'వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధం'

నందికొట్కూరు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని, దీనికి వ్యతిరేకంగా చేపడుతున్న ఆందోళనలకు వైసీపీ కలిసిరావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగేశ్వర రావు అన్నారు. శనివారం పట్టణంలోని నురాణి మజీద్, సల్ఫియా మజీద్ తదితర ప్రాంతాల్లో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగేశ్వరరావు, సీపీఎం నాయకులు ఎస్.ఉస్మాన్ బాషా, దూదేకుల బాబు, ఆవాజ్, జిల్లా నాయకులు సలాంఖాన్ తదితరులు కలిసి సీపీఎం ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ వక్ఫ్ చట్ట సవరణ బిల్లుకు అనుకూలంగా పార్లమెంటులో టీడీపీ, జనసేన ప్రజాప్రతినిధులు ఓటు వేసి మైనార్టీలకు ద్రోహం చేశారని ఆయన ఆరోపించారు. కార్యక్రమంలో ఇబ్రహీం, సత్తార్‌ఖాన్, ముబ్బుల్, వలి, రసూల్, హరీష్‌ఖాన్, రఫీ, మున్నా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి


నందికొట్కూరులో నివాళి అర్పిస్తున్న అధికారులు


ఆత్మకూరులో..

నంద్యాల ఎడ్యుకేషన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): నంద్యాల పీఆర్‌టీయూ కార్యాలయంలో మాజీ ఉప ప్రధాని దివంగత జగ్జీవన్ రామ్ జయంతిని నిర్వహించారు. పీఆర్‌టీయూ నాయకులు రామపక్కీరెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, జగదీష్‌బాబు, శివనాగిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, హుశ్శేన్‌సాహెబ్, నరసింహులు, చెన్నుడు పాల్గొన్నారు.

సున్నిపెంట: సున్నిపెంటలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. నాయకులు కేక్ కట్ చేశారు. తెలుగు వర్సిటీ డీన్ శ్రీనివాసరావు, ఏడీ శాంబాబు, వెంకటేశ్వర్లు, బీజేపీ నాయుకులు మల్లికార్జున, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: బాబు జగజ్జీవన్‌రామ్ జయంతిని ఆత్మకూరు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఎంపీడీవో కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఉమర్, కార్యాలయ సిబ్బంది కళ్యాణ్, లక్ష్మీరెడ్డి, జగదీష్ తదితరులు ఉన్నారు.


నంద్యాలలో నివాళి అర్పిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

నందికొట్కూరు: పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో కమీషనర్ బేబి బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

● జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా నందికొట్కూరు తాలుకా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కొత్తబస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పట్టణ సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఎమ్మార్పీఎస్ తాలుకా ఇన్‌చార్జి ప్రభాకర్, గౌరవాధ్యక్షుడు నాగన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, రాఘవయ్య, మాణిక్యరాజు పాల్గొన్నారు.

నందికొట్కూరు రూరల్: బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివి అని నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య అన్నారు. శనివారం నందికొట్కూరు మండల ఎంపీడీవో కార్యాలయం లో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో సుబ్రహ్మణ్యశర్మ, మార్కెట్ యార్డ్ చైర్మన్ వీరం ప్రసాదరెడ్డి, మున్సిపల్ కమిషనర్ బేబి, ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి, బిజినవేముల సర్పంచ్ రవియాదవ్, అధికారులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సున్నిపెంటలో..


మిడుతూరులో..

కొత్తపల్లి: కొత్తపల్లిలో దేశ మాజీ ఉప ప్రధాని, దివంగత బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు నాగరాజు, రామకృష్ణ, మిట్టకందాల బుడగ జంగాల జిల్లా నాయకులు సిరివాటి జమ్మన్న, ఎంఎస్‌పీ కొత్తపల్లి మండల అధ్యక్షుడు నాగన్న, మాసుమయ్య తదితరులు పాల్గొన్నారు.

మిడుతూరు: మిడుతూరులోని టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ మండల కన్వీనర్ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. సర్వోత్తమ రెడ్డి, కార్తీకేయ రెడ్డి, చంద్రశేఖర రెడ్డి, వెంటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కొత్తపల్లిలో..

టీడీపీ సభ్యత్వ కార్డుల పంపిణీ

కొత్తపల్లి, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దగుమ్మడాపురం గ్రామంలో టీడీపీ నాయకులు నాగశేషన్న యాదవ్, శ్రీనివాస్ నాయక్, గంగన్న ఆధ్వర్యంలో శనివారం టీడీపీ సభ్యత్వ కార్డులు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు చేసుకున్న నాయకులు, కార్యకర్తలకు ఈ సభ్యత్వ నమోదు వల్ల ప్రమాద బీమా సౌకర్యం కూడా వర్తిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో శంకర్‌రావు, గోపాల్ తదితరులు ఉన్నారు.

రైతులు నమోదు చేసుకోవాలి

వెలుగోడు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రైతులు రైతు పార్మా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఏవో పవన్‌కుమార్ సూచించారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలో 75 శాతం రైతులు నమోదు చేసుకున్నారని తెలిపారు. నమోదు చేసుకుంటునే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని చెప్పారు.

ఖాజీపేటలో చోరీ

మిడుతూరు, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఖాజీపేట గ్రామంలో ఓ ఇంట్లో చోరీ జరిగింది. ఎస్ఐ ఓబులేసు తెలిపిన వివరాలివీ.. శ్రీనివాసులు ఆయన భార్య కృష్ణ వేణి కుటుంబ సభ్యులు కృష్ణవేణి పుట్టిన ఇళ్లు అయిన గడివేముల మండలం బూజునూరు గ్రామానికి ఉగాది పండుగకు వెళ్లారు. వారు తిరిగి శనివారం తమ గ్రామం చేరుకోగా ఇంటి తాళం పగులగొట్టి ఉంది. బీరువాను కూడా పగలకొట్టి అందులో ఉన్న ఐదున్నర తులం బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారని ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కొలను భారతి ఆలయ అభివృద్ధిపై దృష్టి పెట్టాలి


అమ్మవారికి పూజలు చేస్తున్న యోగేంద్ర సరస్వతి స్వామీజీ

కొత్తపల్లి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోనే ఏకైక సరస్వతి అమ్మవారు క్షేత్రమైన కొలను భారతి ఆలయ అభివృద్ధిపై పాలకులు దృష్టి సారించాలని కాకనూరు శారదామఠం పీఠాధిపతి యోగేంద్ర సరస్వతి స్వామీజీ సూచిం చారు. శనివారం ఆయన మండలంలోని కొలనుభారతి పుణ్యక్షేత్రాన్ని సందర్శించి అమ్మవారికి విశేష పూజలు చేశారు. అనంతరం స్వామీజీ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఏకైక అమ్మవారి క్షేత్రము అని చెబుతున్నారే గానీ, ఇక్కడి పాలకులు ఆలయ అభివృద్ధిపై దృష్టి సారించడం లేదన్నారు. దీంతో సుదీర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

కేజీబీవీలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

జూపాడుబంగ్లా, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): జూపాడుబంగ్లా లోని కేజీబీవీలో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకునేందుకు ఈనెల 11న గడువు ఉందని ఎస్‌వో యశోద తెలిపారు. 6వ తరగతిలో 40 సీట్లు, 10వ తరగతిలో 2, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 40, ద్వితీయ సంవత్సరంలో 2 ఖాళీలు ఉన్నట్లు ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

సున్నిపెంట, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): సున్నిపెంట పోలీసుల స్టేషన్ పరిధిలో రౌడీషీటర్లకు శనివారం పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. సున్నిపెంట పరిధిలో వారిపై నిరంతరం నిఘా ఉంటుందని సీఐ చంద్రబాబు, ఎస్ఐ సుబ్బారెడ్డి తెలిపారు. మార్పురాని వారిపై పీడీ యాక్టు కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

డ్రైవర్లకు అవగాహన

సున్నిపెంటలో పోలీసు స్టేషన్‌లో రోడ్డు భద్రతలో భాగంగా శనివారం జీపు, ఆటో డ్రైవర్లకు, వాహన యజమానులకు అవగాహన కల్పించారు. ప్రయాణికులతో మర్యాదగా నడుచుకోవాలని సూచిం చారు. ప్రతి వాహనదారుడి దగ్గర డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూరెన్సు సర్టిఫి కెట్, కాలుష్య ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా ఉండాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం, అతి వేగం, అధిక లోడ్, సెల్ ఫోన్‌లో మాట్లాడుతూ వాహనం నడపం చేస్తే చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి చేయాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయసూర్య, మాండ్ర శివానందరెడ్డి

నందికొట్కూరు రూరల్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): నందికొట్కూరు మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే జయసూర్య, టీడీపీ నంద్యాల లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి చైర్మన్ వీరం ప్రసాదరెడ్డికి సూచించారు. అల్లూరు గ్రామంలో శనివారం విలేకరుల ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ ప్రసాదరెడ్డికి చైర్మన్ పదవి ఇవ్వడం సంతోషంగా ఉందని అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు.

చైర్మన్ పదవికి న్యాయం చేస్తా

చైర్మన్ పదవికి న్యాయం చేస్తానని నందికొట్కూరు మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ఎన్నికైన వీరం ప్రసాదరెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ అధినాయకత్వం, ఎమ్మెల్యే జయసూర్య, టీడీపీ నంద్యాల లోక్‌సభ నియోజకవర్గ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానన్నారు. రైతులకు నిరంతరం అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తానన్నారు. నాయకులు మాండ్ర సురేంద్రనాథరెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ అలగనూరు సుధాకర్, కౌన్సిలర్ జాకీర్, కౌన్సిలర్ భాస్కరెడ్డి, బిజినవేముల సర్పంచ్ రవియాదవ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హత్యాయత్నానికి పాల్పడిన వారిని శిక్షించాలి: వైసీపీ

నంద్యాల క్రైం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): శిరివెళ్ల మండలం గోవిందపల్లె గ్రామానికి చెందిన వైసీపీ మండల కన్వీనర్ ఇందూరి ప్రతాపరెడ్డిపై హత్యాయత్నానికి పాల్పడినవారిని కఠినంగా శిక్షించాలని వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ప్రతాపరెడ్డిపై జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ రాంభూపాల్‌రెడ్డి, ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రనాథరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకరరెడ్డి తదితర వైసీపీ నాయకులు ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణాను కలిసి వినతిపత్రం అందజేశారు. దాడికి యత్నించిన వారిపై చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం ఎస్పీ కార్యాలయ ఆవరణలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

స్టాక్ పాయింట్ పరిశీలన


పరిశీలిస్తున్న రాష్ట్ర అబ్జర్వర్ హైమేశ్వరరావు

మహానంది, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): ఎం.తిమ్మాపురం జడ్పీ పాఠశాలలోని సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర-1 స్టాక్ పాయింట్ గదులను రాష్ట్ర అబ్జర్వర్ హైమేశ్వరరావు శనివారం పరిశీలించారు. అక్కడ ఉన్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం బుక్కాపురంలోని ఏంఈఓ కార్యాలయంలో సిబ్బందితో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఏఎస్‌వో దస్తగిరిరెడ్డి, ఎంఈవో రామసుబ్బయ్య, సిబ్బంది శివరామకృష్ణ, దుష్యంత్ సీఆర్‌పీలు తిమ్మయ్య, నూరుల్లా, పీఆర్‌టీ అబ్దుల్ వహీద్ పాల్గొన్నారు.

'నిందితులను అరెస్టు చేయాలి'

మహానంది, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): రెండు నెలల క్రితం మహానంది మండలం శ్రీనగరం సమీపంలో యువకుడిని దారుణంగా కొట్టిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని అఖిల భారత వడ్డెర సంఘం కార్యదర్శి శిల్పి సుబ్బరాయిడు డిమాండ్ చేసారు. శనివారం మహానందిలో ఉడిపి రమణ కల్యాణ మంటపంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గోస్పాడు మండలం జిల్లెల గ్రామానికి చెందిన వడ్డె రామపుల్లయ్య అనే యువకుడిని ఫిబ్రవరి 22న రాత్రి మహానంది మండలం బుక్కాపురానికి చెందిన వ్యక్తులు శ్రీనగరం సమీపంలో ఉన్న అరటి తోటల్లోకి తీసుకెళ్లి తీవ్రంగా గాయపర్చినట్లు తెలిపారు. బాధితుడి సోదరుడు నరసింహ, వడ్డెర సంఘం నాయకులు సుబ్బరాయిడు, డేరంగుల కిట్టు, జీపీ సుబ్బరాయిడు, శివయ్య పాల్గొన్నారు.

శ్రీరామనవమికి ఏర్పాట్లు

కొత్తపల్లి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): ఎదురుపాడు, కొత్తపల్లిలోని సీతారామలక్ష్మణ అంజనేయస్వామి ఆలయాలు శ్రీరామనవమి వేడుకలకు సిద్ధమయ్యాయి. సీతారాముల వారి కల్యాణ మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయ ధర్మకర్త చంద్రశేఖర్ రెడ్డి, కమిటి సభ్యులు, గ్రామస్థుల సహకారంతో ఆలయానికి రంగులు వేయించి విద్యుద్దీపాలంకరణ చేసి రథాన్ని సైతం సిద్ధం చేశారు.ఆలయ ధర్మకర్త చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీరామనవమిని పురస్కరించుకుని ఆదివారం వేద పండితుల ఆధ్వర్యంలో, పుర ప్రముఖుల సమక్షంలో సీతారాముల వారి కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. 7వ తేదీ సీతారాముల ఉత్సవమూర్తులను పల్లకిలో ఏర్పాటు చేసి గ్రామ పురవీదుల గుండా ఊరేగించిన అనంతరం రథోత్సవాన్ని నిర్వహిస్తామని చెప్పారు.

ఆత్మకూరు: ఆత్మకూరు పట్టణంలోని వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద ఆదివారం శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని శ్రీసీతారామ కల్యాణోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఆదివారం రాత్రి 7గంటల సమయంలో వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద కల్యాణోత్సవాన్ని నిర్వహించనున్నారు. కల్యాణ వేడుక అనంతరం విచ్చేసిన భక్తులకు అల్పాహార వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా వెంకటేశ్వర స్వామి కల్యాణ మంటపంలో సాయంత్రం సీతారాముల కల్యాణోవాన్ని నిర్వహించారు. ఈ వేడుక అనంతరం 9గంటలకు భక్తులకు అల్పాహార వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నారు. అంతేకాకుండా అర్బన్‌కాలనీలో మెయిన్ సెంటర్‌లో సాయంత్రం సీతారాముల కల్యాణ వేడుకను నిర్వహించనున్నారు. ఆయా ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లు చేశారు.

9న బండలాగుడు పోటీలు

కొత్తపల్లి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): ఎదురుపాడు గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా ఈ నెల 9న అంతర్రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 7 గంటలకు బండలాగుడు పోటీలు ప్రారంబమవుతాయని చెప్పారు. దాతల సహకారంతో మొదటి నుంచి వరుసగా ఎనిమిది బహుమతులు రూ.40వేలు, రూ.30వేలు, రూ.20వేలు, రూ.15వేలు, రూ.10 వేలు, రూ.5వేలు, రూ.3వేలు, రూ.3 వేలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 9వ తేదీ ఉదయం 6.30 గంటలలోపు రూ.600 ప్రవేశ రుసుం చెల్లించి పోటీల్లో పాల్గొనాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9885036724, 9052059489 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

నంద్యాల క్రైం, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ సీఐ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో శనివారం నంద్యాల మున్సిపల్ టౌన్ హాల్‌లో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ మాట్లాడకూడదని ఆయన సూచించారు. రాంగ్ రూట్‌లో ప్రయాణం చేయవద్దని సూచించారు. ఆటోల్లో పరిమితికిమించి ప్రయాణికులను ఎక్కించుకోవడం, డ్రైవర్ సీటుకు ఇరువైపులా ప్రయాణికుల్ని కూర్చోబెట్టుకోకూడదని తెలిపారు. ఆటోలకు రహదారి భద్రతకు సంబంధించిన స్టిక్కర్లను ట్రాఫిక్ పోలీసులు అంటించారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

నంద్యాల ఎడ్యుకేషన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): నంద్యాల ఎల్‌కేఆర్ గ్లోబల్ పాఠశాలలో గ్రాడ్యూయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ కోటినాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ నిర్మలాదేవి, కోఆర్డినేటర్ శ్రీకాంత్, ఏవో రమణ పాల్గొన్నారు.

మహిళ అనుమానాస్పద మృతి

నంద్యాల క్రైం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): నంద్యాల రూరల్ స్టేషన్ పరిధిలోని పొన్నాపురానికి చెందిన ఉప్పరి శ్యామల (46) అనుమానా స్పద స్థితిలో మృతి చెందినట్లు పోలీసులు శనివారం తెలిపారు. శ్యామల శుక్రవారం ఉదయం నుంచి ఇంట్లో కనిపించక పోవడంతో ఆమె భర్త గోవర్ధన్ భార్య ఆచూకీ కోసం బంధువుల ఇళ్లల్లో వెదికాడు. అయితే శనివారం రాత్రి పొన్నాపురం వద్ద ఉన్న కేసీ కెనాల్ కాలువ గట్టున ఉప్పరి శ్యామల మృతదేహం కనిపించింది. దీంతో స్థానికులు రూరల్ పోలీసులకు సమాచారం అందించారు. రూరల్ పోలీసులు మృతదేహన్ని నంద్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనుమానాస్పద కేసుగా నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ముగ్గురిపై కేసు నమోదు

నంద్యాల క్రైం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): డబ్బుల విషయంలో ఘర్షణ జరిగిందని, తనకు న్యాయం చేయాలని అనసూయ అనే మహిళ శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహిళ ఫిర్యాదు మేరకు దూదేకుల ఖాశీం, లక్ష్మీరెడ్డి, తరుణ్‌కుమార్ రెడ్డిపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు నంద్యాల రూరల్ పోలీసులు తెలిపారు.

ఆటో బోల్తా.. ఐదుగురికి గాయాలు

మహానంది, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): గాజులపల్లి సమీపంలో శనివారం సాయంత్రం ప్రమాదవశాత్తు ఆటో బోల్తా పడిన ఘటనలో ఐదుగురు మహిళలు గాయపడ్డారు. మండలంలోని అంజనేయపురం గ్రామం నుంచి గాజులపల్లి కి ఆటో వస్తుండగా మార్గ మధ్యంలో కుక్క అడ్డురావడంతో ఆటో అదుపుతప్పి బోల్తా పడినట్లు స్థానికులు తెలిపారు. ఈప్రమాదంలో అంజనేయపురానికి చెందిన ముగ్గురు మహిళలతో పాటు మరో గ్రామానికి చెందిన ఇద్దరు మహిళకు గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

'సారాకు దూరంగా ఉండాలి'

ఆత్మకూరు రూరల్, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): సారాతో జీవితాలను నాశనం చేసుకోవద్దని, సారాకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ సీఐ కిషోర్‌కుమార్ ప్రజలకు సూచించారు. శనివారం మండలంలోని అన్ని గ్రామాల్లో నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా నాటుసారా నిర్మూ లన కోసం ప్రచార రథం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. సారా తయారీకి, విక్రయానికి దూరంగా ఉండాలని, సారా తాగొద్దని సూచిం చారు. సారా దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కర పత్రాలను పంపిణీ చేశారు. ఎవరైనా సారా తయారు చేసినా, విక్రయిం చినా 14405 నెంబరుకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఐదుగురికి అస్వస్థత

పాములపాడు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇస్కాల గ్రామంలో ఓ కుటుంబంలోని ఐదు మంది సభ్యులు తీవ్ర అస్వస్థతకు గురై వాంతులు, విరేచనాలు అవుతుండటంతో కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గత మంగళవారం ఇస్కాల గ్రామానికి చెందిన గొల్ల సోమేశ్వరుడు, భార్య లావణ్య, కుమారుడు, భరత్, కుమార్తె, అఖిలతో పాటు అవ్వశివమ్మలు అస్వస్థతకు గురి కావడంతో పాములపాడు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందినా, అదుపులోకి రాకపోవడంతో, ఆత్మకూరుకు తరలించి చికిత్స నిర్వహించారు. పరిస్థితి విషమించడంతో కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అస్వస్థతకు గల పూర్తి వివరాలు, కారణాలు తెలియాల్సి ఉంది.

వానరానికి అంత్యక్రియలు

నందికొట్కూరు, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మృతి చెందిన వానరానికి అంత్యక్రియలు నిర్వహించి శ్రీ చౌడేశ్వరి దేవి సేవా సమితి సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. శనివారం పట్టణంలోని మున్సి పాల్టీ ఆవరణలో మృతి చెందిన వానరానికి సేవా సమితి అధ్యక్షుడు డా.దేశెట్టి శ్రీనివాసులు అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో జబార్ హమాలీలు జగదీష్, ప్రతాప్, అరుణ్, మధు, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన చౌడేశ్వరీమాత ఉగాది బ్రహ్మోత్సవాలు


ఉత్సవమూర్తులతో అర్చకులు

బనగానపల్లె, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నందవరం చౌడేశ్వరీదేవి ఆలయంలో ఏడు రోజుల పాటు నిర్వహించిన ఉగాది బ్రహ్మోత్సవాలు వసంతోత్సవంతో శనివారం ముగిశాయి. ఈవో జి.కామేశ్వరమ్మ, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పీవీ.కుమార్‌రెడ్డి, గ్రామపెద్దల ఆధ్వర్యంలో ఉత్సవమూర్తులకు రంగులు చల్లుకుంటూ ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చారు. ఆలయ కోనేటిలో ఉత్సవమూర్తులకు చక్రస్నానం చేయించడంతో వసంతోత్సవం కార్యక్రమం ముగిసింది. ఉత్సవాలు విజయవంతం కావడంతో వారు ధన్యవాదాలు తెలిపారు.

విద్యతో పాటు సంస్కారం నేర్పించాలి


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి

బనగానపల్లె, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు విద్యతో పాటు సంస్కారం నేర్పాలని అరుణభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని నెహ్రూ ఉన్నతపాఠశాల వ్యవస్థాపక అధ్యక్షుడు కోడూరు హరి నాథరెడ్డి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి యూపీ పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ విలువలు సంస్కారం కలిగిన విద్యతో సమాజంలో మార్పు వస్తుందన్నారు. విద్యతో పాటు లోకజ్ఞానం కూడా విద్యార్థులకు బోధించాలని సూచించారు. పిల్లలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రతిభ చూపిన విద్యార్థులను బీసీ రాజారెడ్డి సత్కరించారు. సమావేశంలో కోడూరు కమల్‌తేజారెడ్డి, కోడూరు రవితేజారెడ్డి, కవితారెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చిన్నవంగలిలో రాతిదూలం పోటీలు

చాగలమర్రి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిన్నవంగలి గ్రామంలో శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి న్యూ క్యాటగిరి విభాగం రాతిదూలం పోటీలు శనివారం హోరాహోరిగా సాగాయి. ఈ పోటీలను ఎస్ఐ సురేష్ ప్రారంభించారు. పోటీల్లో వివిధ ప్రాంతాలకు చెందిన తొమ్మిది జతల వృషభాలు పాల్గొన్నాయి. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.80 వేలు, రెండో బహుమతి రూ.60 వేలు, మూడవ బహుమతి రూ.40 వేలు, నాల్గో బహుమతి రూ.30 వేలు, ఐదో బహుమతి రూ.20 వేలు, ఆరో బహుమతి రూ.10 వేలు నగదును దాతలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

4,212 పక్కా గృహాలు పూర్తి : పీడీ

చాగలమర్రి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో 9,432 గృహాలు మంజూరు కాగా 4,212 గృహాలు పూర్తయ్యాయని జిల్లా హౌసింగ్ పీడీ హరిగోపాల్ తెలిపారు. శనివారం చాగలమర్రి గ్రామంలో గృహ లబ్ధిదారులకు అదనపు సాయంపై ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ గృహ నిర్మాణాలు చేపట్టిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, చెంచులకు అదనపు సాయం కింద రూ.5.96 కోట్లు మంజూరైందన్నారు. ఎస్సీ, బీసీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.70 వేలు, చెంచులకు రూ.లక్ష అదనపు సహాయం మంజూరైందన్నారు. చాగలమర్రి మండలంలో 260 మంది లబ్ధిదారులకు రూ.38.42 లక్షలు అదనపు నిధులు వారి ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. అసంపూర్తిగా ఉన్న గృహాలను మే చివరి నాటికి పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. పీఎంఏవై సర్వే ద్వారా గృహాల మంజూరు కోసం ఈ నెల చివరి లోపు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో డీఈ విజయ్‌కుమార్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ ఓబులేసు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం: సీపీఐ

బేతంచెర్ల, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు రామాంజనేయులు అన్నారు. శనివారం పట్టణంలోని స్వరూప్ బిల్డింగులో సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్ అధ్యక్షత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందన్నారు. ప్రశ్నించే వారిని ఈడీల ద్వారా అణచివేతకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. సమావేశంలో నాయకులు రంగనాయుడు, బాబా ఫక్రుద్దీన్, సుంకయ్య, రాధాకృష్ణ, బాస్కర్, సోమన్న, శివయ్య, నారాయణ, వెంకటేశ్, సుబ్బారెడ్డి, ఆలంకొండ బాషా, ఇస్మాయిల్, రజాక్, మధు పాల్గొన్నారు.

వైభవంగా మండల పూజలు

కొలిమిగుండ్ల, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కోరుమానుపల్లె గుండం ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో ఇటీవల నూతనంగా నిర్మించిన దక్షిణామూర్తి, నవగ్రహ ఆలయంలో మండల పూజలు వైభవంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించి, 41రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హోమాలు, అభిషేకాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఇటిక్యాల బాలిరెడ్డి, విగ్రహ దాతలు ప్రతాపరెడ్డి, శేఖరయ్య, లింగమయ్య, నాగేంద్రగౌడు, అంజి, దుర్గాంజనేయులు గ్రామపెద్దలు నరసింహారెడ్డి, క్రిష్ణారెడ్డి, విజయభాస్కరరెడ్డి, ఓబులిరెడ్డి, వెంకటరామిరెడ్డి, కొండయ్యగౌడు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మకు వెండి కిరీటం సమర్పణ

డోన్ టౌన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కొండపేటలో వెలసిన రేణుకా ఎల్లమాంబేశ్వరి, జ్యోతిర్లింగేశ్వరస్వామి ఆలయంలో శనివారం రేణుక ఎల్లమ్మకు వెండి కిరీటాన్ని దాతలు మురళి శ్రీనివాసులు సమర్పించారు. దాతలను ఆలయ ధర్మకర్త ఏఈ నాగరాజు సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

విద్యార్థినికి సన్మానం

డోన్ టౌన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): మ్యాథ్స్ ఒలింపియాడ్ 2024లో స్కూల్ లెవెల్‌లో జరిగిన జూనియర్, సీనియర్ లెవెల్స్‌లో పట్టణ సమీపంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న కే.రాణి సెకండ్ ర్యాంకు సాధించిందని పాఠశాల ప్రిన్సిపాల్ ఏఆర్ సుస్మిత శనివారం తెలిపారు. పాఠశాల లో జరిగిన ఓ కార్యక్రమంలో విద్యార్థినిని సన్మానించి, ప్రశంసాపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులున్నారు.

గుండెపోటుతో అంకిరెడ్డిపల్లె సర్పంచ్ మృతి

కొలిమిగుండ్ల, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అంకిరెడ్డిపల్లె సర్పంచ్ నాగన్న(55) శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సర్పంచ్ చికిత్స తీసుకుంటూ ఇంటి వద్దే ఉన్నారు. అయితే శనివారం ఒక్క సారిగా గుండెపోటు రావడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. నాగన్న మృతిపై పలువురు నాయకులు, గ్రామ పెద్దలు సానుభూతి వ్యక్తం చేశారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

- మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి
- బాలికల హాస్టల్ తనిఖీ

బనగానపల్లె, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : మెనూ ప్రకారం భోజనం అందించాలని రోడ్లు, భవనాల శాఖా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశించారు. శనివారం పట్టణంలోని జూనియర్ కళాశాల బాలికల సంక్షేమ హాస్టల్‌ను మంత్రి తనిఖీ చేశారు. హాస్టల్ కిచెన్‌లోకి వెళ్లి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వసతి గదులను తనిఖీ చేశారు. వార్డెన్ చైతన్య లక్ష్మి, హాస్టల్ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. అలాగే ఎస్సీ బాలికల వసతి గృహం సమీపంలో నిలిచిన మురుగు పై డీఈ నాగ శ్రీనివాసులతో చర్చించారు. మురుగునీరు గ్రౌండ్‌లోకి రాకుండా చర్యలు తీసుకునేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. అలాగే పట్టణంలోని ఎస్సార్బీసీ కెనాల్‌ను మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పరిశీలించారు. కెనాల్‌కు ఇరువైపులా ఉన్న ముళ్లకంపలను తొలగించాలని ఆదేశించారు. అలాగే తహసీల్దారు కార్యాలయం పక్కనే ఉన్న పౌర సరఫరా గోదామును తనిఖీ చేశారు. గోదాములో ఉన్న రేషన్ బియ్యం నిల్వ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పట్టణంలోని ఆంజనేయస్వామి దేవాలయం ఆలయంలో రాము లోరి కల్యాణ వేదికను మంత్రి పరిశీలించారు. ఏర్పాట్లపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. కళ్యాణవేదికలో మార్పులు చేర్పులను సూచించారు. మంత్రి వెంట టీడీపీ నాయకులు టంగుటూరు శ్రీనయ్య, కూరగాయల శేఖర్, టీఎన్ఆర్‌రెడ్డి, విష్ణువర్దన్‌రెడ్డి, మురళీమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


భోజనాన్ని పరిశీలిస్తున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

ప్రజాసమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆదేశించారు. శనివారం రాత్రి మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను మంత్రి స్వీకరించారు. కొన్ని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు , నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు.

మంత్రి బీసీని కలిసిన ఎమ్మెల్యే


మంత్రి బీసీని సన్మానిస్తున్న నందికొట్కూరు నాయకులు

బనగానపల్లె: పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో రోడ్లు భవనాల శాఖామంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య కలిశారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్ఛం అందించారు. నందికొట్కూరు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. సమస్యలు పరిష్కరించాలని మంత్రిని ఎమ్మెల్యే కోరారు.

నేడు శ్రీరామనవమి

- దేవాలయాల్లో సీతారాముల కల్యాణోత్సవాలు
- ఏర్పాట్లను పూర్తి చేసిన నిర్వాహకులు

డోన్‌రూరల్/ బనగానపల్లె/కొలిమిగుండ్ల/చాగలమర్రి/ రుద్రవరం /శిరివెళ్ల, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): డోన్, బనగానపల్లె, ఆళ్లగడ్డ నియోజకవర్గాల పరిధిలోని గ్రామాల్లో 'శ్రీరామ నవమి'ని ఘనంగా నిర్వహించుకోనున్నారు. ఆలయాల్లో 'శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలు' అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. అలాగే వివిధ ధార్మిక కేంద్రాలు, ఆధ్యాత్మి క సంస్థల ఆధ్వర్యంలోనూ శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలు సిద్ధం చే శారు. స్వామివారి కల్యాణ వేడుకలకు ఆలయాల కమిటీల నిర్వాహకులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు పూర్తి చేశారు. భక్తులకు చలువ పందిళ్లు ని ర్మించారు. తీర్థ ప్రసాదాల పంపిణీకి క్యూలైన్లు సిద్ధం చేశారు. వేసవిలో దాహార్తి తీర్చేందుకు మంచినీటి వసతి కల్పించారు. ఆలయాలను విద్యుత్‌దీపాలు, రంగులతో అలంకరించారు. విద్యుత్ తోరణాలు చూపరులను ఆకట్టుకున్నాయి.


కొమిలిగుండ్లలో...


డోన్‌లో ముస్తాబైన రామాలయం

ఫీల్డ్ అసిస్టెంట్లను ఎలా తొలగించారు?

- అధికారులను ప్రశ్నించిన సర్పంచులు

ఉయ్యాలవాడ, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): గ్రామ పంచాయతీ తీర్మాణం లేకుండా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లను ఎలా తొలగించారని నర్సిపల్లె గ్రామ సర్పంచ్ పల్లె ప్రసాద్‌రెడ్డి అధికారులను ప్రశ్నించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ అధ్యక్షతన ఈవోపీఆర్డీ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. ఫీల్డ్ అసిస్టెంటులను తొలగించటంపై సర్పంచ్‌లు అడిగిన ప్రశ్నకు అధికారులు మౌనం వహించారు. రాబోయే విద్యా సంవత్సరానికి మండలంలో మూడు ప్రాథమిక పాఠశాలలు మనీ ఆదర్శ పాఠశాలలుగా ఎంపిక అయ్యాయని ఎంఈవో1 రఘురామిరెడ్డి తెలిపారు. మండలంలోని పుచ్చకాయలపల్లె గ్రామంలో ఉన్న కస్తూరిబా బాలికల కళాశాలలో ఆరు నూతన భవనాలు, 16 మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 1.60 కోట్లు నిధులు మంజూరు అయినట్లు పీఆర్ ఏఈ వెంకటయ్య తెలిపారు. నూతన విద్యుత్ స్తంభాల నిర్మాణంలో రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లు, పైపులైనులను పగలకొట్టటం సరికాదని ఈవోపీఆర్డీ విద్యుత్ అధికారులకు సూచించారు. బోడెమ్మనూరు గ్రామ అంగన్‌వాడీ కేంద్రానికి త్రాగునీటి సమస్య తీర్చాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రభాకమ్మ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.


సభలో మాట్లాడుతున్న ఎంఈవో రఘురామిరెడ్డి

దరఖాస్తు చేసుకోండి

డోన్ టౌన్, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): 2025-26 విద్యాసంవత్సరానికి ఆరోవ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం, 7, 8, 9, 10 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఎంఈవో ప్రభాకర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. మార్చి 22 నుంచి ఏప్రిల్ 11 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమయ్యాయని అన్నారు. అనాథలు, బడిబయట పిల్లలు, డ్రాపౌట్లు, బడి మానేసిన వారు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బీపీఎల్ బాలికలు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. వివరాల కోసం 7075159996, 7075039990లను సంప్రదించాలన్నారు.

వైభవంగా సీతారాముల పల్లకి ఉత్సవం

చాగలమర్రి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): చాగలమర్రి గ్రామంలోని కోదండరామ, పట్టాభిరామ ఆలయాల్లో శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా శనివారం సీతారాముల పల్లకి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. కోదండరామాలయంలో ఉభయదారులు వల్లంకొండు లక్ష్మీనారాయణ, లక్ష్మీగౌరి దంపతులచే సీతారాములకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. మహిళలు సామూహికంగా భజన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు సత్యనారాయణ, కోశాధికారి లక్ష్మీనారాయణ, సాయిసుదర్శన్, వెంకటకృష్ణ, మహిళలు పాల్గొన్నారు.

అటవీశాఖకు కొత్త వాహనాల మంజూరు

రుద్రవరం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): టీడీపీ ప్రభుత్వం అటవీశాఖకు కొత్తవాహనాలు మంజూరు చేసిందని శనివారం రేంజర్ శ్రీపతినాయుడు తెలిపారు. మొత్తంగా ఆరు వాహనాల్లో రుద్రవరం సబ్ డివిజన్‌కు రెండు కొత్త వాహనాలు మంజూర య్యా యి. మిగిలిన నాలుగు వాహనాలు నంద్యాల డివిజన్‌లో నాలుగు రేంజ్‌లకు మంజూరైనట్లు ఫారెస్టు అధికారులు తెలిపారు.

విద్యార్థిమిత్ర కేంద్రం తనిఖీ

రుద్రవరం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : రుద్రవరంలోని సర్వేపల్లె రాధాక్రిష్ణ విద్యార్థి మిత్ర కేంద్రాన్ని శనివారం ఇన్‌చార్జి ఎంఈవో వీరరాఘవయ్య తనిఖీ చేశారు. 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించిన విద్యార్థులకు పంపిణీ చేయబోయే దుస్తులు, పాఠ్య పుస్తకాలు, షూస్, టై కేంద్రంలో ఉంచుతామన్నారు. మండలంలోని 59 ప్రభుత్వ పాఠశాలలకు ఇక్కడి నుంచి సరఫరా చేస్తామని ఇన్‌చార్జి ఎంఈవో తెలిపారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

రుద్రవరం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : రుద్రవరంలోని పడమటివీధిలోని ప్రతాపరుద్ర ఆంజనేయస్వామి దేవాలయం, రుద్రేశ్వరుడి ఆలయంలో ధ్వజప్రతిష్ఠ, శిఖర కలశ ప్రతిష్ఠ నిర్వహించనున్నట్లు అయ్యప్పస్వామి కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. 7న గోపూజ, గణపతిపూజ, పుణ్యాహవచనం, కలశస్థాపన, 8న అభి షేకం, జపాదులు, హోమం, 9న యంత్ర ప్రతిష్ఠ, శిఖర కలశ ప్రతిష్ఠ, ఆంజనేయశిఖర కలశ ప్రతిష్ఠ, ధ్వజప్రతిష్ఠ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. భక్తులు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

జలదుర్గంలో బండలాగుడు పోటీలు

ప్యాపిలి, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): శ్రీరామ నవమి పండుగ సందర్భంగా మండలంలోని జలదుర్గం గ్రామంలో రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గురువారం తెలిపారు. 7న రెండు పండ్ల వృషభాల రాతిదూలం పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందే వృషభాలకు వరుసగా రూ.25వేలు, రూ. 20వేలు, రూ. 10వేలు, రూ. 5వేలు అందజేయనున్నట్లు చెప్పారు. అలాగే 9న ఆరు పండ్ల వృషభాల బండలాగుడు పోటీలు జరగనున్నట్లు తెలిపారు. పోటీల్లో గెలుపొందే వృషభాలకు వరుసగా రూ.50 వేలు, రూ.40 వేలు, రూ.30వేలు, రూ.20వేలు, రూ.10వేలు, రూ.5వేలు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఫారెస్టు అధికారుల అదుపులో వన్యప్రాణి వేటగాళ్లు?

రుద్రవరం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : రుద్రవరం ఫారెస్టు రేంజ్ పరిధిలో వన్యప్రాణి వేటగాళ్లను శనివారం ఫారెస్టు అధికారులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. రుద్రవరం గ్రామ సమీపంలోని నల్లమల అటవీ తీరంలో వన్యప్రాణి మాంసంతో వెళ్తుండగా ఫారెస్టు అధికారులు దాడి చేసి పట్టుకున్నట్లు తెలిసింది. ఇద్దరిని అదుపులోకి తీసుకుని అహోబిళంలో రేంజర్ శ్రీపతినాయుడు, డిప్యూటీ రేంజర్ ముర్తుజావలి విచారిస్తున్నట్లు సమాచారం. వీరిద్దరూ రుద్రవరం గ్రామానికి చెందినవారిగా గుర్తించారు.

గొప్ప యోధుడు జగ్జీవన్ రామ్ : మంత్రి బీసీ

బనగానపల్లె, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి) : సామాజిక న్యాయం కోసం, దళితుల హక్కులు, అభ్యున్నతి కోసం పోరాడిన గొప్ప యోధుడు దివంగత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని రోడ్లు భవనాల శాఖామంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి కొనియాడారు. శనివారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి మంత్రి బీసీ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టంగుటూరు శ్రీనయ్య, ఇస్మాయిల్ ఖాన్, రాయలసీమ సలాం, మాజీ సర్పంచ్ రామిరెడ్డి, పలువురు కూటమి నాయకులు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

డోన్ రూరల్/డోన్‌టౌన్: బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రామ్ అని వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వలసల రామకృష్ణ అన్నారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద, ఎమ్మార్పీఎస్ కార్యాలయం వద్ద బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చుంచుఎర్రగుడి కిష్టన్న, భూమా నాగన్న, విద్యార్థి సంఘం నాయకులు కొత్తపేట విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు. అలాగే

యూటీఎఫ్ ఆధ్వర్యంలో...

పట్టణంలోని డోన్ ప్రాంతీయ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు. శనివారం యూటీఎఫ్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు ఎన్ఎస్ బాబు, టీవై సుబ్బరాయుడు, లతీఫ్, గోపాల్, బాలరంగారెడ్డి, ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, మధు రాజశేఖర్, ప్రసాద్, భాస్కర్ రెడ్డి, జగన్నాథరెడ్డి, రహీం, రియాజ్ పాల్గొన్నారు.

చాగలమర్రి: చాగలమర్రి ఎంపీడీవో కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన సేవల గురించి కొనియాడారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నరసింహులు, కో-ఆర్డినేటర్ రాజ్‌కుమార్, కార్యదర్శులు ఆదినారాయన, వెంకటేశ్వర్లు, టీఏలు రవి, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


రుద్రవరంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఆదర్శ పాఠశాల విద్యార్థినులు

రుద్రవరం: రుద్రవరం ఆదర్శ పాఠశాలలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్యాపిలి: పట్టణంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో, ఎస్సీ కాలనీలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో ఎం బాబా సాహెబ్, బాలరంగన్న, మద్దిలేటి, శేఖర్, అచ్చన్న, సుందరం, నాగరాజు, సుధాకర్, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లె: పట్టణంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో దివంగత ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పంచాయతీ కార్యాలయంలో ఈవో సతీశ్‌రెడ్డి, ఉపసర్పంచ్ బురానుద్దీన్, వార్డు సభ్యులు జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల: కొలిమిగుండ్ల దండోరా కార్యాలయంలో ఎమ్మార్పీస్ నాయకుల ఆధ్వర్యంలో మహనేత బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీస్ జిల్లా నాయకులు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నాగన్న, బాల ఓబులేషు, రామచంద్రుడు, రాము, మౌలాలి తదితరులు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను ఈసందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు.

బేతంచెర్ల: మాజీ ఉప ప్రధాని దళిత బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన బాబు జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయమని దళిత సంఘాలు, టీడీపీ నాయకులు అన్నారు. శనివారం బేతంచెర్ల-డోన్ క్రాస్ రోడ్డులో మున్సిపల్ కాంప్లెక్స్ పక్కన ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు మేకల నాగరాజు, రూబెన్, ఎస్టీ సెల్ నాయకులు రవీంద్ర నాయక్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.


కొలిమిగుండ్లలో..


బనగానపల్లెలో..


చాగలమర్రిలో..


ప్యాపిలిలో..



బేతంచెర్లలో..